www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 181 | మంగళవారం 27, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం




# అన్ని శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలి

- మార్చి 31 లోగా లే అవుట్‌లు క్రమబద్ధీకరణ
- వాణిజ్య పన్నుల శాఖలో టార్గెట్లు పూర్తి చేయాలి
- ఎక్సైజ్‌లో అక్రమాలు అరికట్టాలి
- పూర్తి స్థాయిలో ట్యాక్స్ వసూళ్లు చేసేలా చర్యలు
- వివిధ శాఖల అధికారులతో సింఎం సమీక్ష
- రేవంత్ నిర్ణయం..

2లో

2020 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మార్చి 31 లోగా దరఖాస్తులకు లేఅవుట్‌ల క్రమబద్ధీకరణ చేసుకునే అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. ఆదాయ సమీకరణ, వనరులపై సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.




## ఎంపీగా పోటీ చేసి తీరుతా..




### వీహెచ్ ఆసక్తికర వ్యాఖ్యలు

ఎంపీగా పోటీ చేసి తీరుతానని కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ హనుమంతరావు స్పష్టం చేశారు. సోమవారం మీడియాతో మాట్లా డుతూ.. ఖమ్మంలో చాలా సంవత్స రాలుగా పని చేస్తున్నానని... ఖమ్మం ప్రజలపై జరిగిన ప్రతి అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం చేశానని తెలిపారు.

వార్త 2లో

## ఆ ఇద్దరికీ పొద్దున లేస్తే నన్ను తిట్టుడే పని..

### ఎంపీ బండి సంజయ్



**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

"మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి కేటీఆర్‌లకు పొద్దున లేస్తే నన్ను తిట్టుడే పని" అంటూ ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారు. సోమవారం హుస్నాబాద్ నియోజకవర్గం కొహెడ నుంచి రెండో విడత ప్రజాహిత యాత్ర ప్రారం భమైంది. యాత్రలో భాగంగా కొహెడ బస్టాండ్ అంబేడ్కర్ సర్కిల్ వద్ద బహిరంగ సభలో బండి సంజయ్ మాట్లా డుతూ... కరీంనగర్‌కు ఏం చేశానో తనను అనే ముందు ఎంపీగా ఉన్నప్పుడు ఏం చేశారో పొన్నం చెప్పాలని డిమాండ్ చేశారు. హుస్నాబాద్ నియోజక వర్గానికి రూ.697.87 కోట్లు తెచ్చానని తెలిపారు. పేదోళ్లకు కరోనా వాక్సిన్ ఉచితంగా ఇచ్చామన్నారు. "రాముడు అయోధ్యలోనే జన్మించాడని గ్యారంటీ ఏందని అడిగేటోళ్లను.. మీరు మీ అమ్మకే పుట్టారని గ్యారంటీ ఎందనీ అడిగినా.. తప్పా ? అధికారంలోకి రాగానే ఆరు గ్యారం టీలు ఇస్తానన్నారు..

## కరీంనగర్ ఏం అభివృద్ధి చేశారో బండి సంజయ్ చెప్పాలి..

### మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్ధిపేట,అక్షిత ప్రతినిధి :**



బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సోమవారం సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ మార్కెట్ యార్డులో పొద్దుతిరుగుడు గింజల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. కరీం నగర్ పార్లమెంట్ పరిధిలో ఏం అభివృద్ధి చేశారో బండి సంజయ్ చెప్పాలన్నారు. మతపరమైన అంశాలతో ఓట్లు అడగడం కాదని.. ప్రజాస్వామ్యంగా ఓట్లు అడగాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బీజేపీ ప్రజాహితం పేరిట యాత్రలు చేస్తోందని విమర్శించారు. 48 గంటల వ్యవధిలో ఇచ్చిన హామీలలో మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయా ణం, రూ. 10 లక్షల ఆరోగ్య భీమా ప్రకటించిన ఘనత తమదేనన్నారు. మేము గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు ఇస్తున్నామని, కేంద్రం నుంచి 500 రూపాయల రిఫండ్ ఎప్పుడు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఎంపీ టికెట్‌పై జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ టికెట్‌పై సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు టికెట్ కావాలనుకుంటే ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిని అడుగుతానని అన్నారు.

వార్త 2లో

## దేశం ఆత్మగౌరవంతో బ్రతకాలంటే మోదీకే ఓటేయాలి..



పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో 17 సీట్లలో పోటీ చేసి 10 సీట్లకు పైగా గెలవాలని బీజేపీ విజయ సంకల్ప యాత్ర ప్రారంభించామని ఆ పార్టీ జాతీయ నాయకుడు ఈటెల రాజేందర్ అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో బీజేపీ విజయ సంకల్ప యాత్రలో భాగంగా ఈటెల మీడియాతో మాట్లా డుతూ... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని.. కానీ ఇప్పటికీ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు.

వార్త 2లో

## బోధన్ ఆర్‌వోబీ, జడ్చర్ల అభివృద్ధి పనులను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ

**నిజామాబాద్,అక్షిత ప్రతినిధి :**

నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సోమవారం నాడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు.



బోధన్ పట్టణంలో ఆర్‌వోబీ నిర్మాణ పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ , బీజేపీ నేతలు పాల్గొన్నారు. తర్వాత మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల రైల్వేస్టేషన్‌లో అమృత్ భారత్ పథకంలో భాగంగా అభివృద్ధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తదితర నేతలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రైల్వే విస్తరణ, అభివృద్ధికి మా సహకారం ఉంటుంది

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**



రైల్వేస్ దేశం మొత్తంలో అతిపెద్ద ట్రాన్స్ పోర్ట్ నెట్‌వర్క్. తక్కువ ధరతో ఎక్కువ దూరం ప్రయాణం, సరకు రవాణాకి అనువైన ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థ అని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే విస్తరణ, అభివృద్ధికి మా సహకారం ఉంటుంది అని కూడా అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా కలిసి పని చేస్తాం అని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఉన్న హామీ ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పెండిగ్ లో ఉంది అని భట్టి అన్నారు. అది త్వరగా వచ్చేలా చూడాలని ఎంపీ లక్ష్మణ్ కి విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇలాంటి ఎక్సికూషన్ కి మా సహకారం ఉంటుందన్నారు.

## రాడిసన్ హెూటల్‌లో పెద్ద ఎత్తున డ్రగ్స్ పార్టీ..



### యువకుల్లో ప్రముఖ బీజేపీ నేత కుమారుడు

డ్రగ్స్‌ను కట్టడి చేసేందుకు పోలీసులు ఎంతలా ప్రయత్నిస్తున్నా కూడా అది సాధ్యపడటం లేదు. నేడు గచ్చిబౌలి లో డ్రగ్స్ కలకలం రేగింది. గచ్చిబౌలిలోని రాడిసన్ హెూటల్‌లో డ్రగ్స్ తీసుకున్న కొందరు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు.

వార్త 2లో

## ప్రియాంక గాంధీ తెలంగాణ పర్యటన రద్దు



**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ తెలంగాణ పర్యటన రద్దు అయింది. ఈ నెల 27న చేవెళ్ల నియోజకవర్గంలో ప్రియాంక గాంధీ పర్యటన ఉండే. పర్యటనలో భాగంగా ప్రియాంక సమక్షంలో తెలం గాణ ప్రభుత్వం రెండు పథకాలను ప్రారంభించాలని నిర్ణయించింది. కానీ ఆమె పర్యటన రద్దు కావడంతో వర్చువల్ విధానంలో ఈ రెండు పథకాలను ప్రారంభించనున్నారు. రూ. 500లకు గ్యాస్ సిలిండ్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ స్కీమ్‌ను ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రారంభించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించి ంది. ఈ క్రమంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకుంది.

# అన్ని శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలి

అన్ని శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలి

మార్చి 31 లోగా లే అవుట్‌లు క్రమబద్దీకరణ

వాణిజ్య పన్నుల శాఖలో

టార్గెట్లు పూర్తి చేయాలని

ఎక్సైజ్లో అక్రమాలు అరికట్టాలి

పూర్తి స్థాయిలో ట్యాక్స్

వసూళ్లు చేసేలా చర్యలు

వివిధ శాఖల అధికారులతో సిఎం సమీక్ష

రేవంత్ నిర్ణయం..



అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని, వాణిజ్య పన్నుల శాఖలో టార్గెట్లు పూర్తి చేయాలని, ఎక్సైజ్ శాఖలో అక్రమా లను అరికట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సచివాలయంలో రాష్ట్ర ఆదాయ సేకరణపై





హైదరాబాద్,

2020 ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మార్చి 31 లోగా దరఖాస్తులకు లేఅవుట్‌ల క్రమబద్ధీకరణ చేసుకునే అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. ఆదాయ సమీకరణ, వనరులపై సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ భూములు, కోర్టు ఆదేశాలు ఉన్న భూములను తప్ప ఇతర లే అవుట్‌లను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో.. 20 లక్షల మంది దిగువ, మధ్య తరగతి వర్గాలకు చెందిన దరఖాస్తుదారులకు మేలు కలుగుతుంది.

## ఎక్సైజ్లో అక్రమాలు అరికట్టాలి

సంబంధిత శాఖల అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ సోమవారం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కమర్షియల్ ట్యాక్స్, ఎక్సైజ్,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, రవాణా, మైన్స్ అండ్ జియాలజీ, టీఎస్ఎండీసీ విభాగాల్లో ఆదాయ సేకరణ వివరాలపై ఆరా తీశారు. ఆర్థిక సంవత్సరాల వారీగా ఆదాయ సేకరణ, పన్నుల వసూళ్ల వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. వాణిజ్య పన్నుల విభాగంలో నిర్దేశించిన టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశం. ఎక్సైజ్ విభాగంలో అక్రమాలను అరికట్టి పూర్తి స్థాయిలో ట్యాక్స్ వసూళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని అన్ని డిస్టీలరీల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయా లని ఆదేశించారు. బాటిల్ ట్రాకింగ్ ఉండేలా తయారీ సమయం లోనే జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని శాఖలు సమన్వయంతో ముందుకెళ్లేలా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

## ఎంపీగా పోటీ చేసి తీరుతా.. వీహెచ్ ఆసక్తికర వ్యాఖ్యలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఎంపీగా పోటీ చేసి తీరుతానని కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ హనుమంతరావు స్పష్టం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఖమ్మంలో చాలా సంవత్సరాలుగా పని చేస్తున్నానని... ఖమ్మం ప్రజలపై జరిగిన ప్రతి అన్యాయానికి వ్యతిరే కంగా పోరాటం చేశానని తెలిపారు. ఖమ్మం నుంచి పోటీ చేయాలని అక్కడి క్యాడర్ అడుగుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం తన కంటే ఎక్కువ కష్టపడ్డ వాళ్ళు ఉన్నారా? అని ప్రశ్నించారు. ఇండియాలో తనకంటే ఎక్కువ తిరిగే నాయకుడు ఉన్నారా? అని అడిగారు. "రేవంత్‌పై నాకు నమ్మకం ఉంది. నేనేం తప్పు చేశాను. నన్ను ఎందుకు పక్కన పెట్టారు. కొత్తగా వచ్చిన వాళ్ళు టికెట్లు అడిగితే నా లాంటి సీనియర్ల పరిస్థితి ఏంటి? గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులన్నీ తొలగించాలి. లాస్ట్ టైం కూడా నాకు అన్యాయం జరిగింది. మొన్నటి ఎన్నికల్లో రేవంత్, నేనే ఎక్కువ తిరిగాము. మిగతా నాయకులంతా నియోజకవర్గాలకే పరిమితమయ్యారు. నేను ఎంతో మంది నాయకులను తయారు చేశాను. చిన్న వయసులో ఉన్నానని నాకు సీఎం పదవి ఇవ్వకుండా పక్కన పెట్టారు. రేవంత్‌కు నేను సపోర్ట్ చేశాను. ఇకపై కూడా చేస్తాను" అని ఆయన అన్నారు.

## ఎంపీ టికెట్‌పై జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

సంగారెడ్డి,అక్షిత ప్రతినిధి :

రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ టికెట్‌పై సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు టికెట్ కావాలనుకుంటే ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిని అడుగుతానని అన్నారు. బీజేపీ తనపై అనవ సర ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. బీజేపీలో చాలా మంది షార్ట్ కట్ నేతలే ఉన్నారన్నారు. ఆ పార్టీ నేతల చరిత్రంతా తనకు తెలుసని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిస్తే ఒక్క రోజే సంతోషంగా ఉండేవాడినని.. ప్రస్తుతం రోజంతా సంతోషంగా ఉంటున్నట్లు కామెంట్స్ చేశారు.

## రాడిసన్ హెూటల్‌లో పెద్ద ఎత్తున డ్రగ్స్ పార్టీ..

### యువకుల్లో ప్రముఖ బీజేపీ నేత కుమారుడు

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

డ్రగ్స్‌ను కట్టడి చేసేందుకు పోలీసులు (ఎంతలా ప్రయత్నిస్తున్నా కూడా అది సాధ్యపడటం లేదు. నేడు గచ్చిబౌలి లో డ్రగ్స్ కలకలం రేగింది. గచ్చిబౌలిలోని రాడిసన్ హెూటల్‌లో డ్రగ్స్ తీసుకున్న కొందరు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. రాడిసన్ హెూటల్‌లో సదరు యువకులు గ్రాండ్‌గా పార్టీ చేసుకు న్నారు. వారిలో ఒక ప్రముఖ బీజేపీ నేత కుమా రుడితో పాటు వ్యాపారవేత్త కుమారుడు కూడా ఉన్నాడు. ఈ పార్టీలో డ్రగ్స్, మద్యం ఏరులై పారినట్టు తెలుస్తోంది. యువకులు పెద్ద ఎత్తున డ్రగ్స్ తీసుకున్నారు. పోలీసులు పక్కా సమాచారంతో రాడిసన్ హెూటల్‌పై దాడి చేశారు. డ్రగ్స్ తీసుకున్నట్టు గుర్తించి ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద పెద్ద మొత్తంలో కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో ప్రముఖ వ్యాపారవేత్తతో పాటు బీజేపీ నేత కుమారుడు కూడా ఉన్నారు. 2009లో శేరిలిం గంపల్లి నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన యోగానంద్ కుమా రుడు వివేకానంద రాడిసన్ హెూటల్‌లో డ్రగ్స్ తీసుకుని పట్టుబడ్డా డు. హెూటల్ కూడా యోగానంద్‌దేనని తెలుస్తోంది. మూడు రోజులుగా ఈ ముగ్గురూ పార్టీ చేసుకుంటున్నట్టు సమాచారం. ముగ్గురు యువకులనూ పోలీసులు విచారిస్తున్నారు.

## దేశం ఆత్మగౌరవంతో బ్రతకాలంటే మోదీకే ఓటేయాలి..

సిద్దిపేట,అక్షిత ప్రతినిధి :

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో 17 సీట్లలో పోటీ చేసి 10 సీట్లకు పైగా గెలవాలని బీజేపీ విజయ సంకల్ప యాత్ర ప్రారంభించామని ఆ పార్టీ జాతీయ నాయకుడు ఈటెల రాజేందర్ అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో బీజేపీ విజయ సంకల్ప యాత్రలో భాగంగా ఈటెల మీడియాతో మాట్లా డుతూ... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని.. కానీ ఇప్పటికీ ఒక్క హామీ కూడా నెరవేర్చ లేదన్నారు. గత ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలకు దొరకని సంక్షేమ పథకాలు అర్హులం దరికీ అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి తన తరపున విన్నవిస్తున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రజలు పార్టీలకు అతీతంగా మోదీకే ఓటు వేస్తామని అంటున్నారన్నారు. దేశం సుభిక్షంగా ఆత్మ గౌరవంతో బ్రతకాలంటే మోదీ కే ఓటు వేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నా రన్నారు. 370 ఆర్టికల్, 500 సంవత్సరాలకు పైబడి కొట్లాడిన అయోధ్య కానీ, త్రిబుల్ తలాక్ రద్దు లాంటి ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నది మోదీ అని చెప్పుకొచ్చారు. ప్రపంచ చిత్ర పటంలో ఎదుగుతున్న దేశంగా ఉన్న భారత దేశాన్ని మోదీ ఎంతో గుర్తింపు తెచ్చారని పేర్కొన్నారు. కరోనా సమయంలో ఇతర దేశాలకు మందులు అందించిన ఘనత మోదీ దే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం తప్ప యే ఒక్క హామీ ని నెరవేర్చలేదని ఈటెల రాజేందర్ విమర్శించారు.

## సేవ లాల్ ఆలయ నిర్మాణానికి కృషి..ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోనీ అందరూ నాయకులు, ప్రజల భాగస్వామ్యంతో అందరూ కోరుకునే ప్రదేశంలో సంత్ సేవలాల్ దేవాలయ నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరిజన నాయకులతో మాట్లాడుతూ బంజారా సంఘం నాయకులు,ఉద్యోగ, ఉపాద్యాయ సంఘ నాయకులు కలిసి కమిటీగా ఎర్పడి దేవాలయ నిర్మాణానికి పూనుకుంటే తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. నిర్మాణ స్థలం లింగబాచ్చ్య గుడిన లేదా మరో చోట నిర్మిస్తారా అనే విషయాన్ని బంజారా నాయకుల తేల్చి చెప్పాలని వచ్చే ఏడాది అట్టి దేవాలయంలో సంత్ సేవాలాల్ విగ్రహాన్ని ప్రతిష్టించి అక్కడే జయంతి ఉత్సవాలు జరుపుకుందామన్నారు.



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో కరుణాకర్ రావు



అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-

మండల కేంద్రంలోని అడవిదేవులపల్లి, గోన్యాతండా, చాంప్లాతండా,క ొత్తనందికొండ,( గామాలలోని నర్సరీలు, శానిటేషన్ ఉపాధి హామీ పనులను ఎంపీడీవో పి.కరుణాకర్ రావ్,ఎంపీఓ మోసిన్ బిన్ అహ్మద్ లు పరిశీలించి, మాట్లాడారు మండల కేంద్రంలోని 13 గ్రామ పంచాయతీలలో మంచినీటి సరఫరా,పైప్ లైన్ లీకేజీలు,బోర్లు రిపేర్లు ఉంటే త్వరగా వాటిని రిపేరు చేసి,అత్యవసరం ఉన్న గ్రామ పంచాయతీలలో ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి కరుణాకర్ రావు,ఎంపీఓ మోసిన్ బిన్ మహమ్మద్, టిఏలు,పంచాయతీ సెక్రెటరీ వాసుదేవ రెడ్డి,ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## మ్యాథమెటిక్స్ లో రాణిస్తేనే విద్యార్థులు ఏదైనా సాధించగలరు. రవికుమార్.

కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:




మ్యాథమెటిక్స్ లో విద్యార్థులు రాణిస్తేనే వారు ఏదైనా సాధించగలరని అన్నారు విశ్వం ఎడ్యు టెక్ స్కూల్ ల్యాబ్ డైరెక్టర్ రవికుమార్ సీఈఓ హరిచరణ్ . విశ్వం ఎడ్యు టెక్ స్కూల్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో అబాకస్ వేదిక్ మ్యాక్స్ పేరిట స్టేట్ లెవెల్ కాంపిటీషన్ నిర్వహించారు. ప్రస్తుతం విద్యా విధానానికి అనుగుణంగా విద్యార్థులు మారాలని సూచించారు. విద్యార్థులు మాక్స్ క్యాలిక్యులేటర్ కంటే ముందుగా మంచి నైపుణ్యతతో క్యాలిక్యులేటర్ చేయడానికి విద్యార్థులకు అబాకస్ ఎంతో ఉపయోగపడుతుందని మెదడు ఆలోచించే విధానంలో కూడా వేగం పెరుగుతుందని తెలిపారు. తెలంగాణ , మహారాష్ట్ర వ్యాప్తంగా 170 పాఠశాలల్లోని విద్యార్థులు 400 విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంట్లతో పాటు సర్టిఫికెట్లను అందజేశారు నిర్వాహకులు. విద్యార్థులకు కంప్యూటర్ ఇంగ్లీష్ నాలెడ్జ్ తో పాటు అబాకస్ కూడా ఎంతో ముఖ్యమని అప్పుడే వారు అన్ని రంగాలలో రాణిస్తారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వం ఎడ్యు టెక్ సంస్థ వ్యవస్థాపకులు పిపిఆర్ ప్రసాద్ తస్మా అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు..




## కళాశాల పనులు ప్రారంభం ..జడ్పిటిసి సైదులు



అక్షిత న్యూస్ మాడుగులపల్లి:

మాడుగుల పల్లి మండల కేంద్రంలో కేజీబీవీ కళాశాల పనులు ప్రారంభించిన జడ్పిటిసి పుల్లెంల సైదులు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పని విలువ రెండు కోట్ల 20 లక్షల రూపాయలు ఈ పని తొందరగా పూర్తి చేసి విద్యార్థులకు ఏ ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే వేముల వీరేశం

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు








నకిరేకల్ అక్షిత ప్రతినిధి

గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. సోమవారం రామన్నపేట మండలం ఉత్తటూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. 15 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్, పాల ఉత్పత్తిదారుల భవనానికి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం రామన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో మూసీ పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి కాల్వల పనుల పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ 2014 సంవత్సరంలో తాను ఎమ్మెల్యేగా ధర్మారెడ్డి పల్లి, పిల్లాయి పల్లి కాలువలకు నిధులు విడుదల చేయించానన్నారు. అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సంవత్సరంలోపు పనులు పూర్తి చేయాలన్నారు. నీటిపారుదల సమస్యలను మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నాసిరకపు భోజనం కల్పించే వారిపై చట్టరీత్యా చర్యలు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

నల్లగొండ జిల్లాలో అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల యాజమాన్యంపై, ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థిని విద్యార్థులకు నాసిరకపు భోజనం కల్పించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆలిండియా మజ్లిస్ ఇత్తేహాదుల్ ముస్లిమిన్ జిల్లా సంయుక్త కార్యదర్శి సయ్యద్ ఫారుక్ కోరారు. విద్యాసంస్థల అనుమతులను రద్దు చేయాలని సోమవారం వినతి పత్రాన్ని నల్లగొండ జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కు సమర్పించామన్నారు. విద్య అందరి హక్కు అలాంటి విద్యను వ్యాపారం చేస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



# అందరి కోసం.. ఓ యంగ్ సైంటిస్ట్!

ఉస్మానియా క్యాంపస్ నుంచి ఆడియాలజీలో పీజీ చేసిందో అమ్మాయి.గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లో రీసెర్చ్ చేసే అవకాశమూ దక్కించుకుంది. ఆ అనుభవాన్ని నిరుపేదలసేవకు ఉపయోగిస్తున్నది. అంతేకాదు, డిస్‌ఫేజియా అనే వ్యాధి మీద పరిశోధనచేస్తూనే.. హైదరాబాద్‌లోనివైద్య విద్యార్థులకు తాను తెలుసుకున్న విషయాలను బోధిస్తున్నది. ఆ సేవలకు గానుఇటీవల ఢిల్లీ ప్రభుత్వ పెద్దల చేతుల మీదుగా యంగ్ సైంటిస్ట్ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ కర్పూరం గోవతి నిఖిల తన ప్రయాణాన్ని 'జిందగీ'తో పంచుకున్నదిలాఆడపిల్లలను గౌరవంగా చూసే వృత్తిలోనే స్థిరపడాలని చిన్నప్పటి నుంచీ ఉండేది. అంతటి గౌరవం వైద్యులకే దక్కుతుంది. డాక్టరు కనిపిస్తే జనం చేతులెత్తి మొక్కుతారు. మా తాతయ్య కూడా 'నువ్వు డాక్టర్




కావాలి. నేను నీకు తలుపు తీయాలి%ౌ%' అని




ఎప్పుడూ చెప్పేవారు. డాక్టర్ అయితే లేనివాళ్లకు సాయపడవచ్చనీ అనేవారు. అలా నా మనసులో వైద్యవృత్తి మీద గొప్ప భావన ఏర్పడింది. అయితే, ఎంబీబీఎస్ చదవడం కష్టమని నా తల్లిదండ్రుల అభిప్రాయం. నాకేమో మెడికల్ ఫీల్డ్‌కు రావాలని కోరిక. అందుకే, ఎలాగోలా ఇంట్లో వాళ్లను ఒప్పించి ఉస్మానియా యూనివర్సిటీలో ఆడియాలజీ కోర్సులో చేరాను.

అక్కడే పీజీ కూడా పూర్తి చేశాను. వెంటనే, మేదాంత హాస్పిటల్స్ నుంచి ఫోన్ వచ్చింది. మన దేశంలో ఎయిమ్స్ తర్వాత అంతపెద్ద దవాఖాన అదే. ఉద్యోగమే కాదు, రీసెర్చ్ చేసేందుకు కూడా ఎన్నో అవకాశాలు ఉంటాయి. కానీ అది ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌లో ఉంది. అంత దూరమంటే ఇంట్లో ఒప్పుకోరని భయం. అందుకే, ఢిల్లీ చూద్దామన్నట్టు అమ్మమ్మను తీసుకొని వెళ్లాను. అక్కడికి వెళ్లాక ఆ వాతావరణం నాకెంతో నచ్చింది. దాంతో, అమ్మానాన్నలను ఒప్పించి చేరిపోయాను.

## ఆరువేల మందికి సేవ..

మేదాంత నా కెరీర్‌ను మలుపు తిప్పింది. రకరకాల సమస్యలతో పేషెంట్లు వచ్చేవారు. ముక్కులో నుంచి ఆహార పైపులు వేసుకున్న వాళ్లూ కనిపించేవారు. వాళ్లలో చాలామంది డిస్‌ఫేజియా అనే సమస్యతో బాధపడుతున్నారని అక్కడికి వెళ్లాకే తెలిసింది. డిస్‌ఫేజియా అంటే మింగడంలో ఇబ్బంది. నరాల సమస్యలు ఉన్నవాళ్లు, హృద్రోగులు, క్యాన్సర్ పేషెంట్లుఇలా చాలా మంది ఈ సమస్యను ఎదుర్కొంటారు. ఇలాంటి ఇబ్బందినే తన చివరి దశలో తాతయ్య కూడా అను భవించారు. పక్షవాతం వచ్చాక ఆహారాన్ని మింగలేకపోయేవారు. ఇలాగే పైపు వేయాల్సి వచ్చింది. మేదాంతలోనూ అలాంటి వాళ్లు కనిపించేసరికి సమస్య మూలాలు తెలుసుకోవాలనే ఆత్రుత పెరిగింది. సంబంధిత కోర్సు చేశాను. తాతయ్యలాంటి చాలా మందికి సేవ చేసే అవకాశం వచ్చింది.

ఆ బాధ్యతలకు న్యాయం చేస్తూనే.. డిస్‌ఫేజియాకు సంబంధించి 35 దాకా పరిశోధన పత్రాలు సమర్పించాను. అవన్నీ వివిధ వైద్య పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ఈ రీసెర్చ్ చేసే క్రమంలో పరిచయాలూ పెరిగాయి. వాటిని సమర్థంగా ఉపయోగించుకుని నలుగురికీ సాయం చేయాలనే ఆశయంతో గోవతి హెల్త్‌కేర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశాను. కొవిడ్ సమయంలో ఎన్నో ఆసుపత్రులకు ఉచితంగా ఆక్సిజన్ సిలిండర్లు అందించాను. నాన్న సికింద్రాబాద్ సీతాఫల్‌మండిలో రేషన్ డీలర్ కావడంతో, ఆ సర్కిల్ మొత్తంలోని డీలర్లకు కొవిడ్ కిట్స్ అందించాను. మిత్రుల సాయంతో వంద దాకా ఉచిత కంటి ఆపరేషన్లు చేయించాను. గుండె, మోకాళ్ల చికిత్సలకు, ప్లాస్టిక్ సర్జరీలకు సాయం చేశాను. మా నాన్న దగ్గరికి వచ్చేవాళ్లంతా పేదలు కాబట్టి, వాళ్ల అవసరాలను బట్టి రకరకాల హెల్త్ క్యాంపులు నిర్వహిస్తాను. మొత్తంగా నా ఫౌండేషన్ ద్వారా ఇప్పటికి ఆరువేల మందికి పైగా సేవలందించాను.


## అదే నా ఆశ

సెలవులకు ఇంటికొచ్చిన ప్రతిసారీ నేను మేదాంతలో నేర్చుకున్న వివిధ అంశాలను హైదరాబాద్‌లోని మెడికల్ స్టూడెంట్స్‌కు బోధిస్తుంటాను. ఉస్మానియా కాలేజీ, హెలెన్ కెల్లర్, స్వీకార్ ఉపకార్, ఏవైజేఎన్ఐహెచ్‌హెచ్‌లాంటి ఇన్‌స్టిట్యూట్స్ ఇందులో ఉన్నాయి. డిస్‌ఫేజియా చికిత్సలో ఏ వైపు నుంచి ఏ అవసరం ఉన్నా ఫోన్‌లో అందుబాటులో ఉంటాను. నాదైన రంగంలో ప్రతిభ కనబరిచినందుకు యంగెస్ట్ రీసెర్చర్ ఇన్ డిస్‌ఫేజియాగా ఇన్‌ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నాకు చోటు దక్కింది. ఢిల్లీకి చెందిన ఎన్జీవోలు ఇచ్చే భారత గౌరవ రత్న అవార్డు, యంగ్ సైంటిస్ట్ అవార్డు సహా చాలా పురస్కారాలు అందుకున్నాను. మన రాష్ట్రంలో డిస్‌ఫేజియాకు సంబంధించి ఒక ప్రభుత్వ విభాగం పెడితే.. దాని ద్వారా రోగులకు సేవలందించాలని నా ఆశ. దానివల్ల మరింత మందికి నా పరిశోధన ఫలితాలు అందుతాయి. అదే కనుక సాధ్య మైతే, నాకు దక్కిన అతి పెద్ద పురస్కారంగా దాన్ని భావిస్తాను. అంతకు మించిన ఆత్మసంతృప్తి ఉండదు.

# నీటిలో చేపలా ఈదుతూ అక్కడి అందాలను బంధించే డ్రోన్‌లూ వచ్చేస్తున్నాయ్!

## ట్రూక్ క్లారిటీ

హెడ్‌ఫోన్లు పెట్టుకుని పాటలు విన్నా, కాల్స్ మాట్లాడినా మనకు కావలసింది శబ్దంలో స్పష్టత. అది ఎంత బాగా ఉంటే మనం అంత హాయిగా ఎంజాయ్ చేయగలం. ఎలక్ట్రానిక్ సంస్థ ట్రూక్, 'క్లారిటీ 5' పేరుతో ఇటీవల ఒక హెడ్‌సెట్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చింది. మన మాటలు అత్యంత స్పష్టంగా వినిపించడం ఇందులోని ప్రత్యేకత. వీటిలో ఉండే సిక్స్ మైక్స్ ఎన్విరాన్‌మెంటల్ నాయిస్ కాన్సిలేషన్ టెక్నాలజీ చుట్టుపక్కల ఉన్న శబ్దాలు వినిపించకుండా మన మాట మాత్రమే వినిపించేలా చేస్తుంది. అవతలి గొంతునూ స్పష్టంగా వినగలిగేలా పని చేస్తుంది. దీనిలోని బ్లూటూత్ సాయంతో ఫోన్‌తో పాటు ట్యాబ్ లేదా కంప్యూటర్‌కు కూడా ఒకేసారి కనెక్ట్ అవ్వచ్చు. అంటే మనం ల్యాప్‌టాప్‌లో సినిమా చూస్తున్నాం. మరోవైపు కాల్ వచ్చింది. వెంటనే సినిమా ఆపి కాల్ మాట్లాడొచ్చన్నమాట. ఒకసారి చార్జింగ్ పెడితే పది గంటల పాటు పనిచేస్తుంది. ధర 1,499 రూపాయలు.



## షేర్వాణీ కొత్తగా

పండగలూ, ప్రత్యేక సందర్భాల కోసం ఆడపిల్లలకు బోలెడు డ్రెస్సులుంటాయి. లాంగ్ గౌన్లు గాగ్రాల నుంచి లంగావోణీ చీరల దాకా సందడి చేసే దుస్తులెన్నో వరసకడతాయి. కానీ కాస్త పెద్ద వేడుకకు కొత్తగా వేసుకోవాలంటే అబ్బాయిలకు అసలైన ఆప్షన్ షేర్వాణీ ఒక్కటే. దానికి కాస్త వెరైటీ జోడిస్తే ఎప్పుడూ వేసుకునే డ్రెస్సే కదా అనిపించదు. అందుకే జేడ్ బై ఎంకే సంస్థ 'ఆయాజ్ కోట్' పేరిట టూ పీస్ షేర్వాణీని రూపొందించింది. కుర్తీపై కోటు ఉన్నట్టుగా విభిన్నంగా కనిపించే దీనికి అడుగున కోటుకన్నా భిన్నమైన అస్తరును వేశారు. లోపలి, బయటి చొక్కాలకు ప్రత్యేకంగా కనిపించేలా పైపింగ్ చేశారు. దీనికి తెలుపు రంగు స్లిమ్‌ఫిట్ ప్యాంటు జోడించారు. మొత్తంగా చూడగానే ఫ్యాషనబుల్‌గా, విభిన్నంగా కనిపించే ఈ షేర్వాణీ సెట్ ధర రూ.96,400. ద్వారా కొనుగోలు చేయొచ్చు.

## డ్రోన్.. నీళ్ల అడుగున!


పక్షిలా గాలిలో విహరిస్తూ ఫొటోలూ, వీడియోలూ తీసే డ్రోన్‌లనే మనం చూశాం. కానీ నీటిలో చేపలా ఈదుతూ అక్కడి అందాలను బంధించే డ్రోన్‌లూ ఇప్పుడు వస్తున్నాయి. 'ఓషన్‌ఐ' పేరుతో యు కేన్ రోబోటిక్స్ సంస్థ రూపొందించిన డ్రోన్ అలాంటిదే. మహా సముద్రపు నీటి ఒత్తిడిని సైతం తట్టుకునే దీనికి 4కె రిజల్యూషన్ కెమెరాతో పాటు, హై, లో బీమ్‌ల ఎల్ఈడీ లైట్లు ఉంటాయి. దీనివల్ల సముద్రపులో లోతుల్లోమసకగా ఉండే చోట్లా వీడియోలు, ఫొటోలు తీయగలదు. 100 మీటర్ల లోతు వరకూ వెళ్లి, డైవర్లు కూడా చేరుకోలేని ప్రాంతాలను చూపించగలదు. 360 డిగ్రీల కోణంలో ఎటు కావాలంటే అటు తిరుగుతుంది. జాయ్ స్టిక్‌లాంటి రిమోట్ సాయంతో నియంత్రించవచ్చు. ఆ దృశ్యాలన్నీ ఫోన్ ద్వారా చూడొచ్చు. ఒకసారి చార్జింగ్ పెడితే అరగంట పాటు పనిచేస్తుంది. ఇందులో 64 జీబీ మెమరీ ఉంటుంది. దీనికి ఉండే చిన్ని చేతుల్లాంటి అమరిక సాయంతో చిన్నా చితకా వస్తువులను, లేదా అక్కడి నీళ్లను పైకి తీసుకురాగలిగే అవకాశం ఉంది. ధర రూ.4.6 లక్షలు. %ఎశీబఝ్ఞఅతీశీఎశీఱఎ.ఎశీఎ% ద్వారా ఖరీదు చేయవచ్చు.





## లూయీ విటాన్ నగ

ప్రముఖ ఫ్రెంచి లగ్జరీ ఫ్యాషన్ సంస్థ లూయీ విటోన్ తనదైన శైలిలో నగలనూ తయారు చేస్తున్నది. ఇటీవల ఈ బ్రాండ్ నుంచి 'గ్రేస్' పేరిట విభిన్నమైన డిజైన్‌తో ఒక వజ్రాల నెక్లెస్ మార్కెట్లోకి వచ్చింది. బుగాటీ కట్‌గా పిలిచే ఒక ప్రత్యేకమైన కటింగ్ పద్ధతిని దీనిలోని వజ్రాలను మలిచేందుకు వాడారు. గ్రీకు కథల్లో కనిపించే ఫొనిక్స్ పక్షిని పోలిన ఆకృతిలో ఈ నెక్లెస్‌ను రూపొందించారు. మెడలో అందంగా అమరేలా, రెండు 'వి' అక్షరాల కలయికగా దీన్ని డిజైన్ చేశారు. గొలుసులోని డిటాచబుల్ పెండెంట్ తయారీకి తూర్పు ఆఫ్రికా గనుల్లో లభ్యమైన 65 క్యారెట్ల పచ్చను ఉపయోగించారు. అపార నైపుణ్యం కలిగిన శ్రామికులు రెండువేల గంటల పాటు కష్టపడితేనే ఈ గొలుసు తయారవుతుంది. మరిన్ని వివరాలకు లో వెళ్లాలి.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# డిజిటల్ అభ్యసన



'అక్షరంబు తల్లి యఖిలవిద్యల కెన్న/ నక్షరంబు లోక రక్షకంబు/ అక్షరంబు లేని యబలున కెందును/ భిక్ష పుట్టబోదు పృథ్విలోన' అని ఒక చాటువు. జీవన వికాసానికి, పరిపూర్ణతకు అక్షరం ఓ గీటురాయి. అక్షరాస్యత మానవ ప్రగతికి దిక్సూచి. 'మనిషి జీవించడానికి ఆహారం ఎంత అవసరమో%ా%మానవ ప్రగతికి చదువు కూడా అంతే అవసరం' అని యునెస్కో నిర్వచించింది. ఏ దేశమైనా, రాష్ట్రమైనా ప్రగతిపథంలో ఉండటే అక్కడి అభివృద్ధికి దోహదపడే ముఖ్యమైన అంశాలలో ప్రధానమైనది అక్షరాస్యత. ఏ దేశాభివృద్ధి అయినా ఆ దేశ ప్రజల అక్షరాస్యతపైనే ఆధారపడి ఉంటుంది. కానీ ఇప్పుడంతా టెక్నాలజీ కాలం. మొత్తం ప్రపంచమే డిజిటల్ మయంగా మారింది. రోజువారీ జీవితంలో డిజిటల్ అక్షరాస్యత అనివార్యమవడంతో డిజిటల్ లెర్నింగ్‌నకూ ప్రాధాన్యత పెరిగింది. విజ్ఞానం, నైపుణ్యాలను పెంచుకునే క్రమంలో డిజిటల్ లెర్నింగ్ విప్లవాత్మక మార్పులకు తెరతీసింది. సాంకేతికత, ఇంటర్నెట్ పెరుగుదలతో పాటు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) విద్య మరింత ఇంటరాక్టివ్‌గా, ఆకర్షణీయంగా మారింది. డిజిటల్ లెర్నింగ్ సాంప్రదాయ విద్య రూపురేఖలను మార్చింది.డిజిటల్ లెర్నింగ్ అనేది గొడుగు లాంటిది. ఆన్‌లైన్‌లో మనం నేర్చుకోవాలనుకున్న ప్రతిదానిలోనూ డిజిటల్ టెక్నాలజీ పాత్ర తప్పక ఉంటుంది. ఉదాహరణకు విద్యార్థులు ఆన్‌లైన్ కోర్సులు, ఆన్‌లైన్ క్లాసులను వీడియో ద్వారా వీక్షించడం%ా% ఉపాధ్యాయులు డిజిటల్ టూల్స్ (స్మార్ట్ బోర్డ్స్, టాబ్లెట్స్) ఆధారంగా బోధించడం వంటివి డిజిటల్ లెర్నింగ్ కిందకే వస్తాయి. టీచర్స్ కూడా ఆన్‌లైన్ వేదికగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చు. ఆయా బోధనాంశాల్లో, పద్ధతుల్లో మరింత మెరుగుదలకు, ఆయా రంగాల్లో జరుగుతున్న మార్పులు, కొత్త పరిశోధనలు, ఆవిష్కరణలు, పరిణామాలు తెలుసుకోవడానికి డిజిటల్ ప్లాట్‌ఫామ్ ఉపయోగపడుతుంది. 'శాస్త్రం నీ అస్త్రం/ మౌనం శ్మశానం/ అదికాదు జ్ఞానం/ పరీక్షించు సహేతుకంగా' అంటారు మహాకవి శ్రీశ్రీ. చదువుకోవాలనే ఆలోచన వుండాలేగాని ఆన్‌లైన్ విద్య వైపు విద్యార్థులనైనా, పెద్దలనైనా ప్రోత్సహించడానికి డిజిటల్ లెర్నింగ్ దోహదపడుతుంది. దీన్ని ప్రోత్సహించే లక్ష్యంతోనే 'డిజిటల్ లెర్నింగ్ దినోత్సవం' ప్రతియేడాది ఫిబ్రవరి చివరి గురువారం జరుపుకుంటారు. 'టెక్నాలజీ కేవలం ఒక సాధనం. పిల్లలతో కలిసి పనిచేయడం, వారిని ప్రేరేపించడంలో ఉపాధ్యాయుడు అత్యంత కీలకం' అంటాడు బిల్‌గేట్స్. నైపుణ్యం కలిగిన టీచర్%ా% విద్యార్థులను ప్రభావంతంగా ప్రోత్సహించడానికి ఈ సాంకేతికత ఉపయోగపడుతుంది. ముఖ్యంగా రాబోయే దశాబ్దాల్లో 90శాతం ఉద్యోగాలకు డిజిటల్ నైపుణ్యం అవసరమని భావిస్తున్నారు. డిజిటల్ అభ్యాసం విద్యారంగాన్ని విప్లవాత్మకంగా మార్చగల శక్తివంతమైన సాధనం. ఓపెన్‌సోర్స్ సాంకేతికత, ఏఐ సాంకేతికత డిజిటల్ లెర్నింగ్‌లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాయి. డిజిటల్ లెర్నింగ్ విద్యకు సమాన అవకాశాలను అందిస్తున్నప్పటికీ, ప్రతి ఒక్కరికీ సాంకేతికత, అందరికీ ఇంటర్నెట్ అందడం లేదు. టెక్ ఫెయిర్‌లు, డిజిటల్ అక్షరాస్యత వర్క్‌షాప్‌లు నిర్వహించడం, విద్యార్థులందరికీ డిజిటల్ లెర్నింగ్ కోసం అవసరమైన సాంకేతికత, వనరులు అందుబాటులో ఉండేలా చూడడం ప్రభుత్వాల బాధ్యత. దాదాపు 140 కోట్ల మంది జనాభా వున్న భారత్‌లో ప్రస్తుతం 64.6 కోట్ల మంది మాత్రమే ఇంటర్నెట్ వినియోగిస్తున్నారు. అక్షరాస్యత పరంగానే కాకుండా సాంకేతికతను ఉపయోగించడంలోను, డిజిటల్ లెర్నింగ్‌లోనూ కేరళ ప్రథమ స్థానంలో వుంది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఓపెన్‌సోర్స్ సాంకేతికతను ఉపయోగించడం ద్వారా డిజిటల్ లెర్నింగ్‌ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. దేశంలోనే ఇదొక విశేష విద్యావిధానం. ప్రతి ప్రభుత్వ పాఠశాల, కాలేజీల్లో తక్కువ ఖర్చుతో కంప్యూటర్ విద్యను అందించే అవకాశం వుంది. ఆ దిశగా ప్రభుత్వాలు ఆలోచించాలి. 'డిజిటల్ లెర్నింగ్ డే' దానికి నాంది కావాలి. 'జీవితాశలే/ భావి జాడలోరు' అంటారు శ్రీశ్రీ. విద్యార్థులకు సమర్థవంతమైన అభ్యాస అనుభావాన్ని అందించడచానికి సాంప్రదాయ విద్య, డిజిటల్ అభ్యాసం మధ్య సమతుల్యతను సాధించడం కీలకం.

## ఫిట్‌నెస్ బాండ్‌లోకి మళ్లీ సామ్‌సంగ్

### గెలాక్సీ ఫిట్3 ఆవిష్కరణ




గురుగావ్ :

సామసంగ్ ఎలక్ట్రానిక్స్ మళ్లీ ఫిట్‌నెస్ బాండ్‌లోకి ప్రవేశించింది. కొత్తగా గెలాక్సీ ఫిట్3ని ఆవిష్కరించడం ద్వారా ఈ మార్కెట్‌పై దృష్టి పెట్టింది. ఇది తమ అధునాతన ఆరోగ్య పర్యవేక్షణ సాంకేతికతకు నిదర్శనమని తెలిపింది. ఇది విస్తృత స్థాయి డిస్‌ప్లేతో అల్యూమినియం బాడీని కలిగి ఉందని పేర్కొంది. వినియోగదారులు తమ ఆరోగ్యం, రోజువారీ వ్యాయామాల నుండి ప్రశాంతమైన నిద్ర వరకు ట్రాక్ చేయడానికి అనుమతిస్తుందని తెలిపింది. 13 రోజుల బ్యాటరీ కాలం కలిగిన ఫిట్‌నెస్ బాండ్ ధరను రూ. 4,499గా నిర్ణయించినట్లు వెల్లడించింది.

## సెంచురీ మ్యాట్రెసెస్ నుంచి క్యూ-జెల్ వేరియంట్లు

హైదరాబాద్ :

ప్రముఖ పరుపుల కంపెనీ సెంచురీ మ్యాట్రెసెస్ కొత్తగా క్యూసెన్స్ టెక్నాలజీ ఆధారితమైన క్యూ-జెల్ మ్యాట్రెస్‌ను విడుదల చేసినట్లు తెలిపింది. క్యూ-జెల్ లగ్జరీ, క్యూ-జెల్ కంఫర్ట్ పేరుతో రెండు వేరియంట్లను ఆవిష్కరించినట్లు పేర్కొంది. ఇవి కంఫర్ట్‌ని సరికొత్త స్థాయికి తీసుకెళ్తాయని ఆ సంస్థ తెలిపింది. క్యూ-జెల్ లగ్జరీ 8-అంగుళాల మందంతో లభిస్తుందని.. 7 ఏళ్ల వారంటీ ఇస్తున్నట్లు పేర్కొంది. వీటి ధరల శ్రేణీ రూ.24,938 నుంచి రూ.47,752గా ప్రకటించింది.




# టాప్ 8 సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1.1 లక్షల కోట్లు లబ్ధి..

## రిలయన్స్ దూకుడు ఇలా

గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్‌ఈ లిస్టెడ్ కంపెనీల్లో టాప్-10 సంస్థల్లో ఎనిమిది సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,10,106.83 కోట్లు పెరిగింది. వాటిలో రిలయన్స్ ఇండిస్ట్రీస్ భారీగా లబ్ధి పొందింది. గతవారం బీఎస్‌ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 716.16 పాయింట్లు (0.97 శాతం) పెరిగింది. రిలయన్స్ ఇండిస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్‌ఐసీ), ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) భారీగా లబ్ధి పొందాయి. మరోవైపు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్ సంయుక్తంగా రూ.38,477.49 కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయాయి.రిలయన్స్ ఇండిస్ట్రీస్ ఎం-క్యాప్ రూ.43,976.96 కోట్లు పుంజుకుని రూ.20,20,470.88 లక్షల కోట్లకు చేరుకున్నది. శుక్రవారం రిలయన్స్ షేర్ తాజా 52 వారాల గరిష్ట స్థాయి రూ.2,996.15లకు దూసుకెళ్లింది.ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.27,012.47 కోట్లు పుంజుకుని రూ.7,44,808.72 కోట్లకు చేరుకుంది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్‌ఐసీ) రూ.7,235.62 కోట్లు పెరిగి రూ. 6,74,655.88 లక్షల కోట్లకు పెరిగింది. ఐటీసీ ఎం-క్యాప్ రూ. 8,548.19 కోట్లు పెరిగి రూ.5,13,640.37 కోట్ల వద్ద స్థిర పడింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4,534.71 కోట్లు పెరిగి రూ.5,62,574.38 కోట్ల వద్ద ముగిసింది.భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4,149.94 కోట్లు పెరిగి రూ. 6,77,735.03 కోట్లకు చేరుకున్నది. తద్వారా ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ స్థానాన్ని ఎస్బీఐ అధిగమించింది. దీంతో దేశంలోనే టాప్-5 కంపెనీల్లో ఒకటిగా ఉందని బీఎస్‌ఈ తెలిపింది. ఇక భారతీ ఎయిర్ టెల్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.3,855.73 కోట్లు పెరిగి, రూ.6,34,196.63 కోట్ల వద్ద స్థిర పడింది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.793.21 కోట్లు పెరిగాయి.మరోవైపు, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 27,949.73 కోట్లు తగ్గి రూ.14,66,030.97 కోట్లవద్ద నిలిచింది. ఇన్ఫీ ఎం-క్యాప్ రూ.10,527.76 కోట్లు తగ్గి రూ. 6,96,045.32 కోట్లు కోల్పోయింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో కొనసాగగా, తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఎస్బీఐ, ఎల్‌ఐసీ, భారతీ ఎయిర్ టెల్, హిందూస్థాన్ యూనీ లివర్, ఐటీసీ నిలుస్తాయి.

## ప్రజావాణి విజ్ఞాపనలను పరిష్కరించాలి

### పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

హైదరాబాద్ లోని డాక్టర్ మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో



నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే విజ్ఞాపనలను త్వరిత గతిన పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో ఒక కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. ప్రజావాణి కార్యక్రమ నిర్వహణ, ఈ కార్యక్రమంలో వచ్చే విజ్ఞాపనలపై సచివాలయంలో నేడు సాయంత్రం సమీక్షా సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. చిన్నా రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు, కార్మిక, ఉపాధి కల్పనా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదిని, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, రోడ్లు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు, ప్రజావాణి నోడల్ అధికారి దివ్య తదితర సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రజా భవన్ లో ప్రతీ వారం రెండు రోజుల పాటు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రజానీకానికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. ఇప్పటి వరకు వచ్చిన పిటీషన్లను సంబంధించి పరిష్కారానికి గాను జిల్లా స్థాయిలో తగు నిర్ణయం తీసుకోవడం, అవసరమైతే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడానికి జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి ఆ కమిటీలో పోలీస్, పంచాయితీ, రెవెన్యూ తదితర శాఖల అధికారులను సభ్యులుగా నియమించాలని పేర్కొన్నారు. ఈ కమిటీ విధి విధానాలను వెంటనే రూపొందించాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ను ఆదేశించారు. ఇకనుండి, ప్రజావాణి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. చిన్నా రెడ్డి ప్రత్యేక్షంగా పర్యవేక్షిస్తారని రాష్ట్ర ముఖ్యమంత్రి పేర్కొన్నారని మంత్రి తెలియజేశారు. ఆరోగ్య పరమైన సమస్యలతో వచ్చే వారికీ వెంటనే సంబంధిత ఆసుపత్రులకు పంపించి సత్వర చికిత్సలు అందే విధంగా తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజావాణికి అందే ఫిర్యాదులలో పోలీస్ శాఖ కు కూడా సంబంధం ఉన్నవి కూడా అధికసంఖ్యలో వస్తున్నందున, ప్రజావాణికి ఒక సీనియర్ పోలీస్ అధికారిని నియమించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. చిన్నా రెడ్డి మాట్లాడుతూ, ప్రజావాణిలో అందే ఫిర్యాదులను పరిష్కరించడంలో అత్యంత ప్రాధాన్యతనివ్వాలని అధికారులను కోరారు. ఈ ప్రజావాణికి ఉద్యోగ, ఉపాధి కల్పనకై అధిక సంఖ్యలో విజ్ఞాపనలు వస్తున్నందున ప్రతీ జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం చేపట్టనున్న రెండు లక్షల ఉద్యోగాల నియామకాలపై కూడా వారికి అవగాహన కల్పించాలని డా.చిన్నారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమంపై, అందిన ఫిర్యాదులపై చేపట్టిన చర్యలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రజావాణి నోడల్ అధికారి దివ్య వివరించారు.



# రూ.50 కోట్లతో 'హెల్త్ ఆన్ అజ్' విస్తరణ

### ఇంటి వద్దకే 24 గంటలూ నర్సింగ్ సేవలు

### త్వరలో విశాఖ, విజయవాడలోనూ కేంద్రాలు

హైదరాబాద్ :

అత్యుత్తమ నర్సింగ్ ఫిజియో థెరపీ సేవలను, రీజనబుల్ ధరల్లో ఇంటి దగ్గర అందు కోవచ్చని హెల్త్ ఆన్ అజ్ ఛైర్మన్ లింగమనేని రమేష్ తెలిపారు. ఇందుకోసం తమ మొబైల్ యాప్ ను ఉపయోగించు కోవాలన్నారు. శస్త్ర చికిత్సానంతరం కోలుకుంటున్న వారు తమకు అవసరమైన వైద్య, ఫిజియోథెరపీ సేవల కోసం తమ యాప్‌లో 24 గంటలూ బుక్ చేసుకోవచ్చని తెలిపారు. 'నగరాల్లో శాటిలైట్ (స్పోక్స్) కేంద్రాలను నెలకొల్పాం. మొబైల్‌లో బుక్ చేయగానే, సాధ్యమైనంత త్వరగా ఇంటికి వెళ్లి, నర్సింగ్ సేవలందించేందుకు సుశిక్షతులైన నర్సింగ్, ఫిజియోథెరపీ, ఫార్మసీ డెలివరీ సిబ్బంది అందుబాటులో ఉంటారు. నిపుణులైన 300కు పైగా మాకు సిబ్బంది ఉన్నారు." అని రమేష్ తెలిపారు.'మాదాపూర్‌లో 28 పడకలు, ఫిజియోథెరపీ స్టూడియో, ఔషధ సర్జికల్ పరికరాల స్టోర్‌తో కూడిన




సమగ్ర కేంద్రాన్ని సిద్ధం చేశాం.

విశాఖపట్నంలో 20 పడకలతో ఏర్పాటు చేస్తున్నాం. ఇది మరో మూడు నెలల్లో అందుబాటులోకి రానుంది. వచ్చే 6 నెలల్లో రెండో దశ విస్తరణ చేపడతాం. మరో 2-3 కేంద్రాలు నెలకొల్పుతాం. అప్పటికి మా సిబ్బంది సంఖ్య రెట్టింపవుతుంది. విజయవాడ, తిరుపతిలలో ఒక్కో కేంద్రం, బెంగళూరులో మరో కేంద్రాన్ని ప్రారంభించాలన్నది మా లక్ష్యం. ఇప్పటికే రూ.50 కోట్లు పెట్టుబడి చేశాం. రాబోయే మూడేళ్లలో విస్తరణ పథకాలకు మరో రూ.150-175 కోట్ల వ్యయం చేసే యోచనలో ఉన్నాము. ఇప్పటివరకు ప్రమోటర్లే పెట్టుబడి పెట్టారు. భవిష్యత్తులో ప్రయివేటు వెంచర్, ఈక్విటీ క్యాపిటలిస్టుల నుంచి నిధులు సమీకరిస్తాం'. అని మేనేజింగ్ డైరెక్టర్ భరత్ రెడ్డి తెలిపారు.

# వైరా మార్కెట్ చైర్మన్ పదవి పొంగులేటి అనుచరుడు పరికపల్లి శ్రీనుకు దక్కేనా...?

**-శీనన్న అనుచరుడిగా 2015 నుండి ఆయనతో ప్రయాణం**

**-సేవా కార్యక్రమాల్లో తనది ప్రత్యేక గుర్తింపు**

**-ఉత్తమ సర్పంచ్ అవార్డ్ తీసుకున్న పరికపల్లి శ్రీనివాస్**





**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి పొంగులేటి ముఖ్య అనుచరుడు పరికపల్లి శ్రీనివాస్ ఆశిస్తున్నట్లు సమాచారం. బీసీ సామాజీక వర్గానికి చెందినపరికపల్లి శ్రీనివాస్ 2015 నుంచి పొంగులేటితో ప్రయాణం మొదలుపెట్టాడు. శీనన్న ఆశీస్సులతో 2019 లో పెద్ద మునగాల గ్రామ సర్పంచ్ గా పోటీచేసి 559 భారీ మెజారిటీతో గెలుపొందారు. అతని మంచితనాన్ని మెచ్చుకొని అతను చేసేటువంటి సేవలను గుర్తించి 2020 లో దిశ కమిటీ సభ్యుడి గా ఎంపికయ్యారు. 2021 లో బీఆర్ఎస్ పార్టీ కొనిజర్ల మండల ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. గ్రామ పంచాయతీలో ఆయన చేసినటువంటి అభివృద్ధి పనులు సేవలను గుర్తించిన అప్పటి ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ చేతుల మీదుగా ఉత్తమ గ్రామ పంచాయతీ సర్పంచ్ అవార్డు గ్రహీతగా శాలువాతో సన్మానించి సత్కరించారు. శీనన్నకి నమ్మిన బంటుగా వీరాభిమానిగా మండలంలో మంచి పేరు గుర్తింపు ఉన్న నాయకుడు పరికపల్లి శ్రీనివాస్ ఏప్పుడు అందరికి అందుబాటులో ఉండే నాయకుడు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన ఆరోగ్యపరంగా కానీ ఆర్థికపరంగా కానీ నేనున్నానంటూ భరోసానిచ్చి ఆర్థిక సాయం చేయడంలో ముందుంటాడు. అతను చేసే మంచి పనులను పార్టీ గుర్తించి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అనుచరుడిగా పేరున్న పరికపల్లి శ్రీనివాసరావుకి వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కట్టబెట్టనున్నట్లు సమాచారం. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గెలుపుకై కృషిచేసి కీలక పాత్ర పోషించారు. దీంతో వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోస్ట్ కి అన్ని విధాల అర్హుడైన రైతు బిడ్డ పరికపల్లి శ్రీనుకే దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తూంది.



## కాంగ్రెస్ లో చేరిన బిజేపి నాయకులు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బాలసముద్రం లోని ప్రజాభవన్ లో బీజేపీ పార్టీ కి చెందిన పలువురు,డివిజన్ అధ్యక్షులు ఎర్ర మహేందర్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి.

## రైతు మరణానికి మోదీ ప్రభుత్వం బాధ్యత వహించాలి

**- బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



కనీస మద్దతు ధర చట్టం కోసం ఆందోళన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసుల దాడిలో శుభ కరణ్ సింగ్ అనే రైతు మరణానికి బీజేపీ బాధ్యత వహించాలని బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జి మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతుల పై పోలీసుల దాడిని ప్రజాస్వామ్యవాదులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. రైతుల సమస్యలను పరిష్కరించలేని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దాడి చేసి రైతులను చంపడం దుర్మార్గ చర్య అని అన్నారు. ఫిబ్రవరి 21న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టిన రైతాంగం పై పంజాబ్, హర్యానా సరిహద్దు. ఖీ నౌరి. వద్దా రైతాంగం పై పోలీసు యంత్రాంగం జరిపిన పాశావిక దాడులలో మరణించిన శుభ కరణ్ సింగ్ కుటుంబానికి సంతానం సంతాపాన్ని తెలిపారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం గతంలో రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతంగంపై కాల్పులు జరిపి రైతులను పొట్టన పెట్టుకున్న బిజెపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో రైతులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. పోలీస్ కాల్పుల్లో మరణించిన శుభ కరణ్ సింగ్ కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించి పోలీసు కాల్పుల్లో క్షేత్రగాత్రులైన రైతు కుటుంబాలకు 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం కేంద్ర ప్రభుత్వం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులపై కాల్పులు జరిపిన పోలీసులను తక్షణమే గుర్తించి వారిని ఉద్యోగం నుండి తొలగించవలసిన బాధ్యత మోడీ ప్రభుత్వం పై ఉందని అన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో**



ఖమ్మం నగరం పాండురంగాపురం నందు సేవాలాల్ మహారాజ్ ఆలయ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాల్ సింగ్ మంగ్యానాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బాణోత్ వీరు నాయక్ పాల్గొని సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరిచి ఒక మంచి సమాజాన్ని నిర్మించాలని బంజారా ప్రజలు నీతి నిజాయితీతో జీవించాలని వారు



కోరారు. సేవాలాల్ మహారాజ్ ఆశయాలైన ప్రకృతిని కాపా డాలని జంతువుల పట్ల దయతో ఉండాలని మంచి విద్యను అభ్యసించి అభివృద్ధి బాటలో నడవాలని వారు కోరారు. అనంతరం అన్నధానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ టీఈజిఎ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాదావత శ్రీను నాయక్ ఆలయ కమిటీ నాయకులు మంగీలాల్ జాదవ్ చక్రవర్తి నాగు నాయక్ మత్రునాయక్ రమేష్ పాపా లాల్ కిషన్ రాథోడ్ దేవ సింగ్ రాము బాలాజీ హథిరాం బన్సీలాల్ బాబురావు లక్ పతి తదితురులు పాల్గొన్నారు.

## హన్మకొండకి తరలిస్తున్న మేడారం హుండీలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**



మేడారం సమక్క-సారలమ్మ మహా జారత దిగ్విజయంగా ముగిసిందనీ దీంతో అధికా రులు నేడు మేడారం నుంచి హుండీ లను హన్మకొండకి తరలిం చనున్నారు. హన్మకొండలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఈనెల 29 నుంచి హుండీ లను లెక్కించనున్నారు. మేడారం జారతలో మొత్తం 512 హుండీలను అధికా రులు ఏర్పాట్లు చేశారు. పది రోజుల పాటు లెక్కింపు కొనసాగనుందనీ తెలిపారు.

## వాసవి భవన్ అధ్యక్షుడు పసుమర్తికి శుభాకాంక్షలు తెలిపిన తోళ్ళ సురేష్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి వాసవి భవన్ నూతన పాలకవర్గ అధ్యక్షుడు గా పసుమర్తి శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీయస్ జిల్లా ఉపాధ్యక్షులు తోళ్ళ సురేష్ మాదిగ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## హృదయలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరము

**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

సోమవారం రెడీ టు సర్వ్ ఫౌండేషన్ మరియు స్పందించే హృదయలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య



శిబిరాన్ని హయత్ నగర్ లోని పవన గిరి కాలనీ ఫేస్ 3 వద్ద కామినేని హాస్పిటల్స్ మరియు ముత్తూట్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో రక్త పరీక్షలు పూర్తి ఉచితంగా నిర్వహించి జనరల్ ఫిజీషియన్ ఆధ్వర్యంలో అవసరమున్న వారికి మందులు పంపిని చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఫౌండర్ శంకర్ , యువత కమిటీ అధ్యక్షులు శివ నేత, స్పందించే హృదయాలు ప్రతినిధులు బోయిని చిన్న నరసింహుడు , చెన్నకేశవల్ల ప్రసాద్ , మందడి రెసిడెన్సి ఎమ్ నిరంజన్ రెడ్డి , పీవీ రావు , టి హారి ప్రసాద్, ఎల్లారెడ్డి , హారి నాథ్ నేత మరియు వైద్య బృందం బాల కృష్ణ, నిధి, దివ్య ,స్వాతి ,రాధ మరియు ఉజ్వల మొదలగువారు పాల్గొనడం జరిగింది.



## ఆకునూరు గ్రామానికి ఇసుక రవాణాను యధావిధిగా కొనసాగించాలి

**-పెద్ద వాగు పరిరక్షణ కమిటీ రాస్తారోకో**

**చేర్యాల,ఫిబ్రవరి 26 అక్షిత ప్రతినిధి:**



చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామా నివాసులకు ఇసుక రవాణను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆకునూర్ పెద్ద వాగు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలోని రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఎంపీటీసీ సుంకరి శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ చేర్యాల మండలం ఆకునూరు పెద్ద వాగులోని ఇసుకను గ్రామస్తులు ఇంటి నిర్మాణం తో పాటు ఇతర అవసరాల కోసం పూర్వకాలం నుండి నేటి వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వినియోగించుకుంటున్నామని, కానీ ఇటీవల అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నారన్న నెపంతో ఓ ట్రాక్టర్ ను జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకొని కేసులు పెట్టి ఇసుక రవాణాను నిలిపివేయడంతో, గ్రామంలో చేపడుతున్న నూతన ఇంటి నిర్మాణ పనులు, దేవాలయాల నిర్మాణాలు పూర్తిగా నిలిచిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామ వాగు ఇసుక తమకు చెందకుండా అధికారులు షరతులు విధించి ఇబ్బందులకు గురి చేయడం సబాబు కాదన్నారు. ఇప్పటికైనా గ్రామస్తుల ఇబ్బందులను ఉన్నతాధికారులు స్పందించి గ్రామానికి ఇసుక రవాణా ఎప్పటిలాగే యధావిధిగా కొనసాగించే విధంగా అధికారులు అనుమతి ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో కలెక్టరేట్ కార్యాలయంను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆకునూరు పెద్ద వాగు పరిరక్షణ కమిటీ నాయకులు బోయిని బాలయ్య, పుల్లని వేణు, అందే నాని, కడారి నరేష్, సుంకరి బాపురాజు, కన్నబోయిన శ్రీనివాస్, కోయినేని నర్సయ్య, పరశురాములు, రాజు, మల్లయ్య, బాలయ్య, పోచయ్య, రాజు, పరుశరాములు, నర్సింహులు, మల్లేశం, వెంకటేష్, కోయినేని శ్రీనివాస్, ఎండీ అక్బర్, మరియు సాయిలు, ఐలయ్య, అయ్యల్లం తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పెట్టే రైతుల ఉసురు తీస్తున్న కేంద్ర ప్రభుత్వం

**రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి**

**రైతులపై కాల్పులకు నిరసనగా సిపియం ఆద్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర కల్పంచి రైతు చట్టాలను పూర్తి స్థాయిలో రద్దు చేయాలని డిల్లి సరిహద్దుల్లో ఉద్యమిస్తున్న రైతులపై పోలీసు కాల్పులు నిరసిస్తూ మండల కేంద్రంలో సిపియం-రైతు సంఘం ఆద్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం రైతుల సమస్యలు పరిష్కరించాలని ఉద్యమించిన రైతులపై నిర్బందాలు మోపి ఎడువ ందల యాబై రైతుల మరణాలకు కారణమైన కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి చట్టాలను రద్దు చేస్తామని హామి ఇచ్చి వాటిని విస్మరించగా మళ్ళి రైతులు బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేక ంగా ఉద్యమిస్తున్నారు. రాజ్యాంగ బద్దంగా హక్కులకోసం ఉద్యమిస్తున్న రైతులు రాకుండా ముళ్ళ కంచెలతో, బారి కేడ్ లతో,రోడ్లపై మేకులు కొట్టి అడ్డుకోవడం సరికాదన్నారు. హర్యానా పోలీసు బలగాలతో కాల్పులు జరపగా శుభకరన్ సింగ్ అనే యువ రైతు ప్రాణాలు కోల్పోయారన్నారు. పోరాటం చేస్తున్న రైతులతో చర్చించి సమస్యలు పరిష్కరించకుండా ప్రాణాలు తీయడం ఎంటని ప్రశ్నించారు. మరణించిన యువ రైతుకు యాబై లక్షలు చెల్లించి గాయపడిన రైతులందరిని ఆదుకొని పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలన్నారు. విద్యుత్ సంస్కరణ చట్టాన్ని ఉపసంహరించుకుని ఎం.ఎస్ స్వామినాథన్ కమీషన్ సిఫారసులు అమలు చేయాలన్నారు. గత సంవత్సరం ప్రకటించినట్లుగా రైతు చట్టాలను పూర్తిస్థాయిలో రద్దు చేయకపోతే రైతు ఉద్యమం మరో స్వాతంత్రోద్యమంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాద్యక్షులు జల్లెల పెంటయ్య,సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,వైస్ యంపిపి నాగటి ఉపేందర్,రైతు సంఘం మండల కార్యదర్శి బొయిని ఆనంద్,మండల నాయకులు గాదె నరేందర్,మీర్ ఖిజా అలీ, కందుల హనుమంతు,యంపిటిసిలు బడుగు రమేష్,ఎర్రోళ్ళ లక్ష్మమ్మ,పిట్టల శ్రీనివాస్,పులి భిక్షం,లెనిన్,సత్యం,అంతటి సత్తయ్య,బండ జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# పవర్ తర్వాత లవర్ వస్తాడు..

వరుసపెట్టి సినిమాలు చేసుకుంటూ జెడ్ స్పీడ్‌లో దూసుకుపోతున్నాడు నాని. ఆయన హీరోగా డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డీవీవీ దానయ్య నిర్మిస్తున్న 'సరిపోదా శనివారం' సినిమా త్వరలోనే విడుదల కానుంది. ఈ లోపే మరో సినిమాకు పచ్చజెండా ఊపేశాడు నాని. డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి కలిసి నిర్మించనున్న ఈ చిత్రానికి సుజీత్ దర్శకుడు. ప్రస్తుతం పవన్‌కల్యాణ్‌తో 'ఓజీ' చిత్రాన్ని సుజిత్ తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఆ సినిమా పూర్తిచేసి, నాని ప్రాజెక్ట్‌లో బిజీ కానున్నారు సుజిత్. ఈ సందర్భంగా 'ఇది సుజిత్ సినిమా.. పవర్ తర్వాత.. లవర్ వస్తాడు..' అంటూ తన ఎక్స్‌లో ట్వీట్ చేశాడు నాని. ఒక క్రూరుడు అహింసామార్గాన్ని ఆశ్రయిస్తే తదనంతరం అతని జీవితంలో ఎదురైన పరిణామాల నేపథ్యంలో ఈ కథ నడుస్తుందని తెలుస్తున్నది. ఈ సినిమాకు సంబంధించిన మిగతా వివరాలు తెలియాల్సివుంది.



# ఆటుపోట్ల తర్వాత దక్కిన విజయం ఇది

'ఈ సినిమా విడుదల విషయంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాను. విడుదలై విజయవంతంగా ప్రదర్శింపబడుతుంటే కష్టం మొత్తం దూదిపింజలా ఎగిరిపోయినట్టు అనిపిస్తుంది. అంటూ కన్నీటి పర్యంతం అయ్యారు నిర్మాత భవాని కాసుల. తను నిర్మించిన 'మస్తు షేడ్స్ ఉన్నాయ్‌రా' చిత్రం ఇటీవలే విడుదలైంది. అభినవ్ గోమఠం, వైశాలీరాజ్ హీరోహీరోయిన్లు. తిరుపతిరావు ఇండ్ల దర్శకుడు. ఈ సినిమా థ్యాంక్స్ మీట్ హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడారు. రోజురోజుకీ సినిమాకు ఆదరణ పెరుగుతున్నదని దర్శకుడు చెప్పారు. విడుదలకు ముందు కాస్తంత టెన్షన్ ఉండేదని, ఫలితం తెలిశాక రిలాక్స్‌గా ఉందని అభినవ్ గోమఠం అన్నారు.





# చూసినవారు క్లైమాక్స్ రివీల్ చేయొద్దు..

'సిద్ధార్థ్‌రాయ్'కి మంచి స్పందన వస్తున్నది. నా కేరక్టరైజేషన్‌కి ఆడియన్స్ బాగా కనెక్ట్ అవుతున్నారు. కొత్త కథను చూడాలనుకునేవారికి మా సినిమా సరైన ఆప్షన్. చూసినవారు ట్క్లైమాక్స్‌ని రివీల్ చేయొద్దని కోరుతున్నాను.' అన్నారు హీరో దీపక్ సరోజ్. ఆయన హీరోగా రూపొందిన చిత్రం 'సిద్ధార్థ్ రాయ్'. తన్వి కథానాయిక. వి.యశస్వీ దర్శకుడు. జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన నిర్మాతలు. ఈ సినిమా సక్సెస్‌మీట్ హైదరాబాద్‌లో జరిగింది. ఫస్టాఫ్‌కి యూత్, సెకండాఫ్‌కి పెద్దలు కనక్టవుతున్నారని, కమర్షియల్‌గా కూడా ఈ సినిమా పెద్ద హిట్ అవుతుందని నమ్ముతున్నామని దర్శకుడు చెప్పారు. ఇంకా యూనిట్ సభ్యులు మాట్లాడారు.

# ఆ క్షణాలు.. నా జీవితంలో అద్భుతాలు

స్థాయిని బట్టి కోరికలు ఉంటాయి. కలిగిన వాళ్ల కోరికలు ఒకలా ఉంటే.. లేనివాళ్ల కోరికలు ఒకలా ఉంటాయి. కానీ నటి శోభిత ధూళిపాళ కోరిక మాత్రం చిత్రవిచిత్రమైనది. పెళ్లికాని ఆడపిల్లకు ఈ తరహా కోరిక ఉండటం నిజంగా ఆశ్చర్యమే. ఇటీవల ఓ విలేకరుల సమావేశంలో తన చిరకాల వాంఛ గురించి ఆసక్తికరంగా మాట్లాడింది .



తారలా మెరిసిపోతున్న ప్రియాంక

## రైల్వే స్టేషన్ పునరుద్ధరణ సంతోషం..బీఎల్ ఆర్





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ భారత్ పథకం ద్వారా స్టేషన్ పునరుద్ధరణ పనులను ప్రధాన మంత్రి మోడీ వర్చువల్ శంకుస్థాపన కార్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ రైల్వే స్టేషన్ ఎంచుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కానీ మిర్యాలగూడ రైల్వే స్టేషన్ గత 20 సంవత్సరాల నుంచి ఎలా ఉందో ఇప్పుడు కూడా అలాగే ఉందన్నారు. ప్రతిరోజూ దాదాపు 3 వేల మంది ప్రయాణికులు మిర్యాలగూడ నుంచి రైలు ప్రయాణం చేస్తూ ఉంటారన్నారు. రాత్రి వేళలో వచ్చే ప్రయాణీకులకు చాలా ఇబ్బందిగా ఉందని డబుల్ రోడ్డు వేసి లైటింగ్ ఏర్పాటు చేస్తే వారికి ఇబ్బంది లేకుండా చేయాలన్నారు. అలాగే సీనియర్ సిటిజన్స్ కి 30 శాతం డిస్కౌంట్ ఇస్తామని, అది కూడా ఇంకా అమలు కాలేదన్నారు. అమృత్ భారత్ పథకం ద్వారానైనా మిర్యాలగూడ ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తారని రైల్వే అధికారులను కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాతినేని శ్రీనివాస్, రైల్వే అధికారులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బలోపేతానికి కృషి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా ఇంచార్జి పరంగి రాము, నల్లగొండ నియోజకవర్గం ఇంచార్జి పిల్లి రామరాజు యాదవ్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం కు ఉమ్మడి నల్లగొండ జిల్లాల నియోజకవర్గాల సమీక్షల భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో సమీక్షా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బలోపేతం చేసేందుకు ఎన్నికల సన్నాహక సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గ పరిధిలో ఉన్న సమస్యలపై, అభివృద్ధిపైన చర్చించారని తద్వారా మేనిఫెస్టో తయారుచేసి రానున్న ఎంపీ ఎన్నికలలో పార్టీ ఆదేశిస్తే ఎంపీగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని పిల్లి తెలిపారు.సమావేశంలో టియుసిసి జిల్లా కన్వీనర్ ఎండి జలీల్, ఏఐఏఎంఎస్ జిల్లా నాయకులు పద్మ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా నాయకులు గంట సుధాకర్, సైదులు, ఏఐఎస్బి రాష్ట్ర సహాయ కార్యదర్శి. ఎద్దు ప్రవీణ్ కుమార్, దొనకొండ వెంకన్న, గణేష్, నగేష్ పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే : వీరేశం

**అక్షిత చిట్యాల**



చిట్యాల పట్టణ కేంద్రంలోని ముత్యాలమ్మగూడెంనకు చెందిన మేకల సురేష్ నూతన గృహప్రవేశం కార్యక్రమానికి సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేసి ఇంటి యజమానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారగోని ఆంజనేయులు, ఏర్పుల పరమేష్, ఎద్దులపురి కృష్ణ, కోనేటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి ప్రక్షాళన

### ధరణిపై త్వరలో శ్వేత పత్రం

### ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మార్చి 1 నుంచి 7వ తేది వరకు సదస్సులు

### ఏడాది లోపే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం

### మార్చి 2న ఆరు వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్

### ప్రాజెక్టుల రీ-డిజైన్ పేరుతో వేల కోట్ల దోపిడీ

### 80 వేల బుక్ లు చదివిన మేధావి కట్టిన "మహాఅద్భుతం" కుప్పకూలుతోందిలి

### తెలంగాణ పునర్నిర్మాణంపై ఓయూలో జరిగిన సెమినార్ లో

### రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి

### పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### ముప్పై ఏళ్ళ తర్వాత ఆర్ట్స్ కాలేజీకి అధికార హెూదాలో క్యాబినెట్ మంత్రి







**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఇరిగేషన్, ఆర్థిక, విద్యుత్ శాఖలపై విడుదల చేసినట్టుగానే త్వరలో ధరణి పై కూడా శ్వేత పత్రం విడుదల చేయబోతున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఎంతో గొప్పగా చెప్పుతున్న ధరణి పోర్టల్ లో రైతులు, రైతు కూలీలకు ఉన్న ఐదు గుంటలు, పది గుంటలు భూమి కూడా సమస్యలోకి నెట్టబడిందన్నారు. ఆలోచన రహితంగా ధరణి ఏర్పాటు చేశారని విమర్శించారు. ప్రభుత్వ భూములను వారి సొంత భూములుగా మార్చుకోవడానికి ఒక కుట్రపూరితంగా ధరణిని ప్రవేశపెట్టారని విమర్శించారు. ధరణికి సంబంధించి గత ప్రభుత్వ పెద్దలు ఎన్ని వేల ఎకరాల ప్రభుత్వ భూములను కబ్జా చేసారో, ఎన్ని లక్షల కోట్ల ప్రజల సొత్తును కొల్లగొట్టారో త్వరలో ప్రజలముందు పెట్టబోతున్నామని తెలిపారు. భూరికార్డులకు శరాఘాతంగా పరిణమించిన ధరణి పోర్టల్ ను పూర్తిగా ప్రక్షాళన చేయబోతున్నామని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగం సోమవారం ఉస్మానియా యూనివర్సిటీలో "తెలంగాణ పునర్నిర్మాణం" పై నిర్వహించిన సెమినార్ కు మంత్రి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూశాఖ, ధరణికి సంబంధించి గత ప్రభుత్వంలో వచ్చిన 2.45 లక్షల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి పరిష్కారానికి మార్చి 1వ తేది నుండి 7వ తేది వరకు ఎమార్వో స్థాయిలో సదస్సులు నిర్వహిస్తున్నట్టు మంత్రిగారు వెల్లడించారు. రాష్ట్రాన్ని విభజిస్తే, రాజకీయంగా తీవ్ర నష్టం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందని తెలిసి కూడా ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని శ్రీమతి సోనియాగాంధీ నెరవేర్చారు. ఈ విషయాన్ని నేను చెప్పడం కాదు, అసెంబ్లీ లో అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ కూడా ప్రకటించారని చెప్పారు. ఏ ఉద్దేశ్యంతో, ఏ లక్ష్యంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారో గత తొమ్మిదిన్నర సంవత్సరాల్లో అవి నెరవేరలేదని అన్నారు. అరవై ఏళ్ళ ఆకాంక్షలకు భిన్నంగా వ్యహరించారు. గత పదేళ్ళలో తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు, తెలంగాణ అస్తిత్వాన్ని మంట కలిపారు. నీళ్ళు, నిధులు, నియామకాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే కే.సి.ఆర్. పాలనలో తీరని నష్టం జరిగిందని ఆందోళన వ్యక్తం చేసారు. ముఖ్యంగా ఉద్యోగ నియామకాల విషయంలో అశ్రద్ధ వహించారని, చిత్తశుద్ధిగా వ్యవహరించలేదని, నిరుద్యోగ కుటుంబాలతో చెలగాటం ఆడారని విమర్శించారు. నిరుద్యోగ యువతి ప్రవళిక ఆత్మహత్య చేసుకుంటే, ఒక క్యాబినెట్ మంత్రి అవహేళనగా మాట్లాడారు. అప్పటి ప్రభుత్వ విధానాలతో స్వార్థంకోసం టీఎస్పీఎస్సి పేపర్ లీకేజీలతో నిరుద్యోగ కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయాయని అన్నారు. ఏడాదిలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను, భర్తీ చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని ఏడాదిలోపే అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే 23వేల ఉద్యోగాలను భర్తీ చేసామని, మార్చి 2వ తేదిన వివిధ విభాగాలకు సంబంధించి ఆరువేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయబోతున్నామని ప్రకటించారు. త్వరలో మెగా డీఎస్సీని కూడా ప్రకటించబోతున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు టీఎస్పీఎస్సి ను ప్రక్షాళన చేసామని అనుభవమైన నిజాయితీ గల అధికారులను అక్కడ నియమించడం జరిగింది. నీళ్ళ విషయానికొస్తే ఆంధ్రప్రదేశ్ కు మంచి జరిగేల నిర్ణయాలు తీస్కున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ పెద్దలు 80వేల పుస్తకాలు చదివానని, తానే ఇంజనీర్ ను, తానే తాపీ మేస్త్రి ని, తానే ఒక డిజైనర్ ను అంటూ ప్రపంచ అద్భుతం కాళేశ్వరం ప్రాజెక్టును వేగంగా నిర్మించానని ప్రచారం చేసుకున్న ఆ పెద్దమనిషి ఇప్పుడు కాళేశ్వరం పరిస్థితి ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. లక్ష కోట్లు ఖర్చు చేసి నిర్మించిన ప్రపంచ అద్భుతం నేడు కుప్పకూలిపోతుందని ఆందోళన వ్యక్తం చేసారు. గత ప్రభుత్వ అవినీతికి కాళేశ్వరం ఒక నిదర్శనం అన్నారు. ఆనాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్సార్ ప్రారంభించిన జలయజ్ఞంలో భాగంగా గోదావరి, కృష్ణా నదులమీద చేపట్టిన ప్రాజెక్టులను ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం రీ-డిజైన్ పేరుతో దోచుకుని ధనిక రాష్ట్రాన్ని, ఏడు లక్షల కోట్ల అప్పులోకి నెట్టారని, ప్రతి తెలంగాణ బిడ్డపైన అప్పుల భారాన్ని మోపిన ప్రభుద్దులు, గత ప్రభుత్వ పెద్దలని దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను ఒక్కొక్కటి సరిచేసుకుంటూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దాలను అమలు చేస్తున్నామని అధికారంలో వచ్చిన రెండు రోజుల్లోనే, రెండు గ్యారంటీలను అమలు చేసామని ఈ నెల 27న మరో రెండు గ్యారంటీలను అమలు చేస్తున్నామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యాన్ని గురైన విద్య, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. యూనివర్సిటీలలో ఖాళీలను సైతం భర్తీ చేస్తామని, ఉస్మానియా యూనివర్సిటీ సమస్యలను త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చి అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాల్లో తెలంగాణ ఊహించని రీతిలో విధ్వంసానికి గురి అయిందన్నారు. అధికారాన్ని ఏ విధంగా దుర్వినియోగం చేసారో చెప్పడానికి ఇటీవల విడుదల చేసిన కాగ్ రిపోర్టు నిదర్శనమన్నారు. పదేండ్లపాటు అధికారాన్ని వారి స్వప్రయోజనాలకు వాడుకున్నారని విమర్శించారు.

### ముప్పై ఏళ్ళ తర్వాత ఆర్ట్స్ కాలేజీకి అధికార హెూదాలో క్యాబినెట్ మంత్రి

ముప్పై సంవత్సరాల క్రితం క్యాబినెట్ మంత్రి హెూదాలో సమాచార శాఖ మంత్రిగా డి.శ్రీనివాస్, ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీకి వెళ్ళారు. అప్పట్లో యూనివర్సిటీ అధికారులు ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఏ మంత్రి కూడా యూనివర్సిటీకి వెళ్ళలేదు. వెళ్ళే సాహసం కూడా చేయలేదు. గతంలో ప్రణబ్ ముఖర్జీ వచ్చిన సందర్భంలో ఆయనతో పాటు అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ హాజరయ్యారు. ఇప్పుడు ముప్పై ఏళ్ళ తర్వాత క్యాబినెట్ మంత్రి హెూదాలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ లో సోమవారం నాడు అడుగు పెట్టారు.

## తాగు నీటి ఎద్దడిని నివారించాలి

### ఎంపిపి సరళ హనుమంతరెడ్డి





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఎండా కాలంలో తాగునీటి ఎద్దడీ రాకుండా అధికారులు దృష్టి పెట్టాలని మండల పరిషత్ అధ్యక్షులు నూకల సరళ హనుమంతరెడ్డి కోరారు. సోమవారం మండల పరిషత్ హాలులో నూకల సరళ హనుమంత్ రెడ్డి అధ్యక్షతన వాటర్ గ్రిడ్ అధికారులు, గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులతో తాగు నీటి సమస్య సమావేశం నిర్వహించి సమీక్షించారు ఎంపీడీఓ యం.శేషగిరి శర్మ, ఆర్డబ్లుఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.సంపత్ కుమార్ వేసవి కాలం సంబవించినదున నీటికొరత ఏర్పడకుండా, ఒకవేళ నీటి సమస్య ఏదైనా తమ దృష్టికి వచ్చినట్లాయితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించినారు. ఈ సమావేశంలో కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్ రావు, వాటర్ గ్రిడ్ అధికారులు, గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వీడ్కోలు సమావేశం

**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి:**

మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో నాలుగున్నర సంవత్సరాలు ఎంపీడీవో గా బాధ్యతలు విజయవంతంగా విధులు నిర్వహించిన దండు జితేందర్ రెడ్డి ఈ మధ్యకాలంలో వలిగొండ మండలం కు బదిలీ అవ్వడం జరిగింది ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు మండల పరిషత్ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించి ఎంపీడీవో జితేందర్ రెడ్డికి సన్మానించడం జరిగింది. అనంతరం ఎంపీఓ బాధ్యతలు చేపట్టిన రవికుమార్ బదిలీ అవడంతో వారికి కూడా శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు, జడ్పిటిసి పుల్లెంల సైదులు, జడ్పి కోఆప్షన్ మోషన్ అలీ, పంచాయతీరాజ్ ఏఈ నరేష్, వెన్న శ్రవణ్ రెడ్డి, కత్తి కనకా రెడ్డి, మంగ యాదయ్య, పంచాయతీ కార్యదర్శులు సతీష్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



## పూర్ణగిరి ఆలయంలో చోరి

**యాదాద్రి భువనగిరి,అక్షిత ప్రతినిధి :**

మండలంలోని నమాత్ పల్లి గ్రామంలో గల శ్రీ పూర్ణగిరి లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది.



ఆలయంలోకి గుర్తు తెలియని దొంగలు కిటికీ తీసి ప్రవేశించి హుండీ తాళం పగులగొట్టి 2 నెలల హుండీలో డబ్బులని దొంగలించారు. గుడి ఛైర్మన్ పిర్యాదు నిమిత్తం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు భువనగిరి రూరల్ యస్ ఐ వి.సంతోష్ కుమార్ తెలిపారు . ప్రజలందరూ రాత్రి సమయంలో ఎలాంటి దొంగతనలకు, ఆస్తి నష్టాలకు లోనవ్వకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

## మోడీని గద్దె దించితేనే దేశానికి మేలు




వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 27 ఫిబ్రవరి 2024 పేజీలు : 8


## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలి

–జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. ఈ నెల 26 నుండి మర్చి –2 వరకు జరిగే వారోత్సవాల సందర్భంగా పొదుపు చేయడం అలవాటు చేసుకోండి ఆర్థిక లాభాలను ఆర్జించండి సైబర్ స్మార్ట్ అవ్వండి అనే వాల్ పోస్టర్లను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.వాల్ పోస్టర్ల ఆవిష్కరణలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస రెడ్డి జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర్ శర్మ జిల్లా పరిషత్ సిఇఓ వినోద్ డిఐఇఓ రవిబాబు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుబ్బారావు ఏసీపీ సాంబయ్య తదితరులు అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పనే ధ్యేయం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో టాస్క్, టి ఎఫ్ ఎం సి, జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిరుద్యోగం పెరిగి పోతున్న తరుణంలో నల్గొండ జిల్లా కేంద్రంలో తెలంగాణలోనే ఎక్కడ లేని విధంగా పెద్ద ఎత్తున సుమారు 13000 మందికి ఉద్యోగాలు కల్పించేలా 127 కంపెనీలను తీసుకువచ్చి నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పించే జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా లక్ష రూపాయల కనీసం వేతనం మొదలుకొని, 12 లక్షల రూపాయల వరకు సంవత్సరానికి జీతం వచ్చేలా కంపెనీలు ముందుకు వచ్చాయని,ముఖ్యంగా టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, అరవింద వంటి పెద్ద పెద్ద కంపెనీలు సైతం ఈ జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్, సుభద్ర ఫౌండేషన్ ల ద్వారా గతంలో జిల్లాలో 18,410...మిగతా 2లో



## ఇంటిగ్రేటెడ్ ఎస్సీ హాస్టల్ భవనాన్ని స్థానిక ఎస్సీ హాస్టల్ కే అప్పగించాలి

వార్త 8లో



## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణం శంకుస్థాపన

వార్త 8లో



## ప్రజావాణికి 50 దరఖాస్తులు

వార్త 2లో

## కూతురు వివాహానికి గవర్నర్‌ను ఆహ్వానించిన మంత్రి దామోదర్





**అందోలు, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం రాజ్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ని కలిశారు. ఈ సందర్భంగా ఈనెల 29న తన కూతురు త్రిష, మణికంఠ ల వివాహ ఆహ్వాన పత్రికను మంత్రి గవర్నర్ కు మంత్రి అందజేశారు. 29న హైదరాబాద్ లోని జే ఆర్ సి కన్వెన్షన్ సెంటర్ జూబ్లీహిల్స్ లో వివాహం జరగనుండగా, మార్చి 03 న సంగారెడ్డి జిల్లా అందోలు నియోజకవర్గ పరిధిలోని చౌటపూర్ మండలం సింగూర్ చౌరస్తాలో సుల్తాన్ పూర్ వద్ద వివాహ రిసెప్షన్ జరుగనుంది.




## పిఎసిఎస్ చైర్మన్‌గా ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి

వార్త 8లో

# ఉపాధి కల్పనే ధ్యేయం







(మొదటి పేజీ తరువాయి)

మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి, 3 లక్షల నుండి 15 లక్షల వరకు వేతనాలు ఇప్పించామని, అంతేకాక జేఎన్టీయూలో జాబ్ మేళా నిర్వహించి 10000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నదని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను నింపేందుకు చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న శక్తి సామర్థ్యాలను బయటకు తీసి బాగా కష్టపడి చదివి ముందుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఇకపై ప్రతినెల ఒక జాబ్ మేళాలను నిర్వహిస్తామని, వచ్చే నెల ఎన్జీ కళాశాలలో జాబ్ మేళా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.అంతకు ముందు మంత్రి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎగ్జామినేషన్ బ్రాంచ్, స్పోర్ట్స్ కాంప్లెక్స్ , ఆంపి థియేటర్, ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ నూతన భవనాలను ప్రారంభించారు. తెలంగాణ లోనే మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని మంచి విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దుతామని తెలిపారు . విశ్వవిద్యాలయంలో చేపట్టే ఇతర భవనాల కోసం 100 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, త్వరలోనే వీటి పనులు చేపడతామని తెలిపారు. జిల్లా ఎస్పీ చందన దీప్తి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా ఒక మంచి అవకాశం అని, స్థానిక ప్రతిభకు తగ్గట్టుగా ఉద్యోగాలు దొరికే అవకాశం ఇక్కడి యువతకు దొరికిందని, అందరూ గర్వపడే విధంగా నిరుద్యోగ యువత ఉద్యోగాలు సాధించుకోవాలని పిలుపునిచ్చారు .జిల్లాలోని యువత నైపుణ్యాలను వెలికి తీయడంలో భాగంగా మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని తెలిపారు.టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా మాట్లాడుతూ 127 కంపెనీలతో అతిపెద్ద జాబ్ మేళాను మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో ఉన్న ఇంజనీరింగ్ నైపుణ్యాలు ఎక్కడ లేవని అన్నారు.127 కంపెనీల ద్వారా 12743 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశాలు ఉన్నాయని ,లక్ష రూపాయలు మొదలుకొని , 12 లక్షల వరకు ప్యాకేజీ ఇచ్చే విధంగా కంపెనీలు ముందుకు వచ్చినట్లు ఆయన వెల్లడించారు . స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, విశ్వవిద్యాలయం ఉపకులపతి సిహెచ్ గోపాల్ రెడ్డి, టి ఎఫ్ ఎం సి, సి ఈ ఓ సత్యనారాయణ, ప్రతీక్ ఫౌండేషన్ సీఈవో గోనారెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ రమేష్ గౌడ్ ,ఇతర ప్రజాప్రతినిధులు ,అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజావాణికి 50 దరఖాస్తులు



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రజావాణి కార్యక్రమంలో పలు శాఖలకు సంబంధించిన 50 దరఖాస్తులు అందినట్లు జిల్లా స్థాయి అధికారులు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను కోరారు.గ్రీవెన్స్ కార్యక్రమంలో భాంగంగా ప్రజావాణి కి కట్టంగూరు నుండి వచ్చిన అంగవైకల్యం గల ఏర్పుల వెంకన్న అనే వ్యక్తికి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి హౌసింగ్ పీడీ రాజకుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, డీఈవో బిక్షపతి, స్త్రీ, శిశు, వికలాంగుల వయోవృద్దుల సంక్షేమ శాఖ అధికారి బి. సక్కుబాయి లు కలిసి ట్రై సైకిల్ ను అందజేశారు.

# మొదటి ఆహ్వాన పత్రిక జంపన్నకు



**గోవిందరావుపేట, అక్షిత ప్రతినిధి**

శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 280వ జయంతి వేడుక ఈనెల 29వ తేదీన జరుగుతున్నందున కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మొదటి ఆహ్వాన పత్రికను బహుజన్ సమాజ్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జీ భుక్య జంపన్నకు సోమవారం వారి గృహంలో అందజేయడం జరిగిందని సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పోరిక జయరాంనాయక్ తెలిపారు. జయరాం నాయక్ మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ వేడుక కార్యక్రమానికి భుక్య జంపన్న ను ఆహ్వానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జంపన్న ఎంతో మంచి మనసుతో బంజారా జాతి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని కార్యక్రమానికి తన సహాయం అందిస్తానని తెలిపారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పో రిక సునీల్ నాయక్, కోశాధికారి కుమార్ పాద్య తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారక్క ల మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే వీరాభిమాని

## నిలువెత్తు బంగారం ఇచ్చి మొక్కులు చెల్లింపు

## - ఎమ్మెల్యే వీరేశం వీరాభిమాని రాపోలు ఉపేందర్

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

నకిరేకల్ ఎమ్మెల్యే గా వేముల వీరేశం గెలిస్తే నిలువెత్తు బంగారం తెస్తానని మొక్కుకున్నారు. మొక్కినట్టు గా ఎమ్మెల్యే గా గెలువాగనే మొన్న జరిగిన జాతరకు రామన్నపేట పట్టణానికి చెందిన ఎమ్మెల్యే వీరాభిమాని రాపోలు ఉపేందర్ - సరోజ లు మొక్కులు తీర్చుకున్నారు. సోమవారం నాడు ఎమ్మెల్యే ఇంటికి ఉపేందర్ దంపతులు వెళ్ళి ఎమ్మెల్యే దంపతులకి ప్రసాదం అందజేశారు.





# శేరిలింగంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధునీకరణకు రహేజా గ్రూప్ తోడ్పాటు - ఎమ్మెల్యే గాంధీ

, శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:



శేరిలింగంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంఆధునీకరణకు రహేజా గ్రూప్ తోడ్పాటు అందించడం అభినందనీయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ అన్నారు. చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ప్రత్యేక చొరవతో 42 లక్షల రూపాయల నిధులను రహేజా గ్రూప్ కేటాయించిందని 42 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టిన శేరిలింగంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ% లో అదనపు కొత్త భవనాన్ని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న శేరిలింగంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆధునీకరించి పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సి ఎస్ ఆర్. ఫండ్స్ కింద మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకొని ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కలిపించాలని సూచించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో తీర్చిదిద్ది వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని అన్నారు. అతి తక్కువ సమయంలో భవనం నిర్మించి నేడు ప్రజలకు అందుబాటులో కి తీసుకురావడం చాలా అభినందనియం అని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సివిల్ వర్క్స్, శానిటరీ ఆరెంజ్మెంట్స్, త్రాగు నీరు, ఎలక్ట్రిసిటీ మొదలగు మౌలిక సదుపాయాలఏర్పాటు చేస్తామని,ప్రజలకు అన్ని రకాల వసతులు కలిపిస్తామని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల తరపున ఎంపి రంజిత్ రెడ్డి కి ,సహకరించిన రహేజా గ్రూప్ కు ప్రత్యేక కృత్ఙతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మోహన్ గౌడ్ ,విరేశం గౌడ్, రాజేశ్వరమ్మ, శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ రాంబాబు, సీనియర్ నాయకులు ,జనార్దన్ రెడ్డి, పద్మారావు, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, రాంచందర్, శ్రీనివాస్ యాదవ్, కేఎన్ రాములు, గోపాల్ యాదవ్, రమేష్, బసవయ్య, కోదండరాం, వెంకట్ రెడ్డి, సత్తర్, నయీమ్, రహీం, అహ్మద్, పున్నారావు, నరసింహ, జమ్మయ్య, మహేష్ చారీ, విజయానంద్, వహీద్, వెంకటేశ్వర్లు, మహేందర్ సింగ్, సుమన్, సత్యనారాయణ సింగ్, విజయ్ కుమార్, నటరాజ్, సురేష్, కుటుంబ రావు, రాజు, దస్తగిర్, శ్రీనివాస్, ఉపేందర్, పెంటయ్య, విజయ్, మహిళా నాయకురాళ్లు ముంతాజ్ బేగం, భాగ్యలక్ష్మి, జయ, సుజాత, శశికళ, దివ్య, నిరూప, సబియా, గౌసియా, కుమారి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి: జిల్లా ఎస్పీ



అక్షిత చిట్యాల:

క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలకు కారణం అవుతాయని జిల్లా ఎస్పీ చందన దీప్తి అన్నారు. సోమవారం చిట్యాల పట్టణ కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఏర్పాటుచేసిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమెకి పాఠశాల విద్యార్థులు హిందుస్థాన్ స్కౌట్ అండ్ గైడ్స్ ద్వారా ప్రత్యేక అభివాదాలు చేశారు. అనంతరం ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలలో గెలుపోటములు సర్వసాధారణమని ఓడిపోయిన విద్యార్థులు అధైర్య పడకుండా గెలుపు కోసం ధైర్యంగా ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమ%శీ%లో ఎంఈఓ కే నరసింహ, ఎస్సై సైదా బాబు, పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, డైరెక్టర్ జి మురళి, ఏవో పూల గోవర్ధన్, హిందుస్థాన్ గైడ్స్ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి బిర్రు తిరుమలేష్, అభినవ్, ధర్మేంద్ర, కోటి, జూలీ తదితరులు పాల్గొన్నారు..

# రేవంత్ రెడ్డిపై తప్పుడు ఆరోపణ చేస్తే కేటీఆర్... ఖబర్దార్

## తుంగతుర్తి లో నూతన వ్యవసాయ కార్యాలయాన్ని ప్రారంభించినా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్

తుంగతుర్తి అక్షిత ప్రతినిధి

పేద ప్రజల అభ్యున్నతి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని, ముఖ్యమంత్రిపై తప్పుడు ఆరోపణ చేస్తే కేటీఆర్ ఖబర్దార్ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు.సోమవారం మండల కేంద్రంలో 72 లక్షల విలువగల, నూతన వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పండించిన ధాన్యాన్ని రానున్న రోజులో వ్యవసాయ శాఖ ద్వారా కొనుగోలు చేసి, రైతుకు భరోసా కల్పించాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ ను ముఖ్యమంత్రి చేస్తానని కేసీఆర్ ముందే చెబితే కనీసం 9 స్థానాలు కూడా రాకపోయేదని దుయ్యబట్టారు. పార్లమెంట్ ఎన్నికల వరకు టిఆర్ఎస్ పార్టీలో ముఖ్య నేతలు అంతా కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. పూర్తిగా ఖాళీ అవడం ఖాయం అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు. మా నాయకులు కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి రానున్న నల్గొండ భువనగిరి పార్లమెంటు స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో 14 స్థానాలు గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి 500 కు గ్యాస్ సిలిండర్ ,200 యూనిట్లు ఉచిత కరెంటును ప్రియాంక గాంధీ చేతుల మీదుగా పథకాలను ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం శాలిగౌరారం గ్రామానికి చెందిన ఉపేందర్ కుమార్తె వివాహానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డివిజనల్ అధికారి కే నాగేశ్ శర్మ. తుంగతుర్తి వ్యవసాయ శాఖ అధికారి సురేష్, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, రేపు జిల్లా నాయకులు శ్రీనివాసరావు ఓరుగంటి సత్యనారాయణ, పెండం రామ్మూర్తి మడ్డి కృష్ణమూర్తి, , రాంబాబు, గంగరాజు యాదవ్, కటకం వెంకటేశ్వర్లు కటకం సూరయ్య ముత్యాల వెంకన్న, మాజీ మార్కెట్ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు...





# ఉచిత కంటి శిబిరం కు భారీగా స్పందన

## విశ్రాంతి ఉద్యోగుల మండల అధ్యక్షుడు పాలవరపు సంతోష్



తుంగతుర్తి అక్షిత ప్రతినిధి

తుంగతుర్తి మండల కేంద్రంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మే డివిజన్ హాస్పిటల్ సహకారంతో కోఆర్డినేటర్ ఏడుకొండలు సిబ్బంది ఆధ్వర్యంలో సుమారు 51 మంది ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు పాలవరపు సంతోష్ మాట్లాడుతూ మెడివిజన్ సహకార ముతో ఇటువంటి మంచి కార్యక్రమాన్ని చేయడం మనందరి అదృష్టం అని అన్నారు. సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ....రిటైర్డ్ ఉద్యోగ సంఘం మండల నాయకులు కాసా మల్లయ్య, ఓరుగంటి సత్యనారాయణ పుల్లయ్య, ఓరుగంటి అంతయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే బిఎల్ఆర్ స్టిక్కర్ తో జోరుగా ఇసుక అక్రమ రవాణా

### మామూళ్ల మత్తులో అధికారులు

### ప్రభుత్వ ఆదాయానికి గండి

**వేములపల్లి, అక్షితప్రతినిధి:**



అక్రమఇసుకదందాపైఉక్కుపాదంమోపుతామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ వేములపల్లి మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతుందని పలువురు బహిరంగానే వ్యాఖ్యనిస్తున్నారు. అక్రమ ఇసుక వ్యాపారాన్ని అరికట్టాల్సిన రెవెన్యూ, మైనింగ్ పోలీసు అధికారులు తమదైనా దృష్టి సారించకపోవడంతో అక్రమార్కులు తమదైన శైలిలో యాదేచ్ఛగా అక్రమ ఇసుక దందాను కొనసాగి స్తున్నారు. దీనికితోడు అధికారులకు ఇసుక మాఫియా నుంచి ముడుపులు అందుతుండడంతో వీరి వ్యాపారం మూడు టిప్పర్లు,ఆరుట్రాక్టర్లు అన్నట్లు సాగుతుంది.దీంతోప్రభుత్వఆదాయానికి గండి పడుతోంది. వేములపల్లి మండల పరిధిలోని రావుల పెంట కామేపల్లిగ్రామాల సమీపంలోని మూసి వాగు నుంచి ఇసుకను రాత్రి పగలు తేడా లేకుండా వందలాది ట్రాక్టర్ల ద్వారా అక్రమార్కులు మిర్యాలగూడెం సూర్యాపేట తిప్పర్తి ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్నారు. ప్రభుత్వ అనుమతితో ఆన్ లైన్ రషీదు ఉంటేనే ఇసుక ఇసుక రవాణా చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండానే అధికారులకు మాముళ్లు అందజేస్తూ తమ వ్యాపారాన్ని యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. మార్కెట్లో ట్రాక్టర్ ఇసుక రూ. 5500 ఉండడంతో వీరి అక్రమ ఇసుక మూడు పువ్వులు ఆరు కాయలు అన్నచందంగా కొనసాగుతోంది. ఇసుకను రాత్రి వేళలో డంపు చేస్తూ తెల్లవారుజామున ట్రాక్టర్లు, వాహనాలతో తరలిస్తున్నారు. ఈవిషయమైస్థానికులుపోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా నామమాత్రపు తనిఖీలు చేపట్టి చేతులు దులుపుకొంటున్నారుతప్ప కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇసుక అక్రమార్కులు యథేచ్ఛగా తమ ఇసుక అక్రమ దందాను కొనసాగిస్తూ అడ్డుపడిన గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇసుక అక్రమ రావాణకు వినియోగిస్తున్న ట్రాక్టర్ లపై మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఫొటో స్టిక్కర్ ఉండటంతో అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.అధికార పార్టీ నాయకుల కనుసన్నలలో ఇసుక అక్రమ వ్యాపారం కొనసాగుతుందనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

# ప్రాజెక్ట్ల పేరుతో రైతులను మోసం చేసిన హరీష్ రావు

### ప్రచారనికే పరిమితమైన నియోజకవర్గ అభివృద్ధి

### ప్రజల సొమ్ము కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టు లు నిర్మించి కాలువలు తవ్వడం మరిచిన హరీష్ రావు

### అధికారం కోల్పోగానే రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్న హరీష్ రావు

### మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

**చిన్నకోడూరు ఫిబ్రవరి 26 అక్షిత న్యూస్ :**

మండల కేంద్రమైన చిన్నకోడూరు లో ఏర్పాటు చేసిన సమావేశం లో మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గం లో కోట్ల రూపాయల ప్రజల సొమ్ము తో పోలీస్ పహారా ల మధ్య రైతుల భూములు గుంజుకొని ప్రాజెక్టులు నిర్మించి చెరువులకు కాలువలు తవ్వకుండా హరీష్ రావు నియోజకవర్గం ప్రజలను మోసం చేసాడని మండిపడ్డారు. అంతే కాకుండా కాళేశ్వరం తొలి ఫలితం సిద్దిపేట కే దక్కిందని ప్రచారం చేసుకునే హరీష్ రావు చిన్నకోడూరు మండలం లో ఉన్నటువంటి చెరువులు చిన్నకోడూరు బెల్లం కుంట మాచపూర్ ముద్దం కుంట, అల్లీపూర్, కర్ణాలకుంట, కమ్మర్లపల్లి, కొండేంగలకుంట, బిక్కబండ,జాల్ చెరువు,కొత్త పల్లి, కాసారం పల్లి కొత్త కుంట, కొచ్చేరువు లకు అనుసంధానముగా వున్నా , చెరువు లకు కాలువలు తవ్వకుండా రైతుల ను మరొకసారి మోసం చేసారని మండిపడ్డారు. గడిచిన 10 ఏండ్ల లో హరీష్ రావు కేవలం ప్రచార అర్భటాలకే పరిమితమయ్యారు తప్ప నియోజకవర్గ ప్రజలకు ఒరేగబెట్టింది ఏమి లేదన్నారు.అంతే కాకుండా నూతనంగా ప్రభుత్వం ఏర్పడి 2 నెలలు దాటాక ముందే నియోజకవర్గం లోని ప్రజలు చెరువులకు కాలువలు లేకపోవడం తో రోడ్లపై,ప్రాజెక్టు వద్దా ధర్నాలు చేస్తున్నారంటే గతం లో హరీష్ రావు అభివృద్ధి తేటతెల్లమైంది అన్నారు.మరియు గతం లో నియోజకవర్గం లో వున్నా ప్రాజెక్టు ల నుండి చెరువులకు కాలువలు తవ్వకుండా ఇప్పుడు అధికారం కోల్పోయాక ,రైతు లపై మొసలి కన్నీరు కారువడం హరీష్ రావు దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు ఈ కార్యక్రమం లో మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాములు, బీసీ సెల్ సిద్దిపేట అసెంబ్లీ కన్వీనర్ బత్తుల మల్లేశం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉడుత జయంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, ఎన్ ఎస్ యు ఐ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉడుత ప్రశాంత్, సీనియర్ నాయకులు కోరిమి రాజు, ఇర్మల్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలోని 3 వ వార్డులో డ్రైనేజీ పనులను పరిశీలించిన గ్రామ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నా ఏకైక లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్లంకి కాంగ్రెస్ పార్టీ నాయకులు గోషిక కొండల్ రెడ్డి, కనుతాల భాస్కర్ రెడ్డి, దొమ్మటి లింగారెడ్డి,ఎడ్ల సురేందర్ రెడ్డి మరియు తదితరులు పాల్గన్నారు.

# మృతుని కుటుంబానికి ఆపన్న హస్తం



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన ఆవనగంటి పిచ్చయ్య (75) అనారోగ్యంతో మరణించారు, వారి యొక్క కుటుంబ సభ్యులకు గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి తరఫున వారి తండ్రి ఎడ్ల సుదర్శన్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పదవిలో ఉన్నా లేకున్నా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ఎడ్ల మహేందర్ రెడ్డి తన వంతు సహాయం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పున్న వెంకటేశం ,కార్యదర్శి పిట్ట మహేందర్ రెడ్డి, వనం సత్తయ్య, ఎడ్ల కృష్ణారెడ్డి, కర్రె రమేష్,నకిరేకంటి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన ఆవనగంటి పిచ్చయ్య నిన్న సాయంత్రం అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాన్ని వెల్లంకి గ్రామ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి పరామర్శించి, 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం తిమ్మాపురం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వారి కుటుంబానికి ఎల్లపుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెల్లంకి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిటిపాముల పెద్దలు, కార్యదర్శి నిమ్మల మధు కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచబోయిన పరమెష్,గుంటోజు మధు చారి, ఆవనగంటి ప్రవీణ్,సాగర్ల సైదులు, ఆవనగంటి హరీష్ మరియు తదితరులు పాల్గన్నారు.



# బిజెపి పాలకులు రైతుల వ్యతిరేక విధానాల్ని విడనాడాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**



ఎస్ కె ఎ%శీ%. ఈరోజు హనుమకొండలోని కాలోజీ విగ్రహం వద్ద ,కేంద్రంలో బిజెపి మరియు పాలిత రాష్ట్రాల్లో అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాస్తారోకో నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా- ఎస్ కే యం పిలుపులో భాగంగా హనుమకొండ జిల్లాలోని రైతు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ రాస్తారోకో నిర్వహించారులి. ఈ లిరాస్తారోకోని ఉద్దేశించి ఏం చుక్కయ్య ఎన్.హంసారెడ్డి, బోట్ల చక్రపాణి, గడ్డం నాగార్జున జి రాములు ప్రసంగించారు. వారు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే అటువంటి రైతులపై అమానుషమైనటువంటి దాడులు దౌర్జన్యాలు భాష్పవాయుపు గోళాలు ప్రయోగించి తుపాకీ తూటాలని ఎక్కు పెట్టినందున ఇప్పటికే శుభకరంసింగ్ అనుబాసింగ్, అని ఇద్దరు రైతులు చనిపోయారన్నారు. నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వస్తే ఈ దేశంలో రైతాంగ హక్కులు ఉండవని, కార్మికులు కర్షకులు ఉపాధి హామీ కూలీలు నిరుద్యోగులుగా మార్చే విధానాలను అవలంబిస్తున్నారని వారన్నారు. మరోవైపు ఈ దేశంలో ఉన్నటువంటి చిరామికులు కష్టపడుతున్నటువంటి సమిష్టి సంపదను, సహజ వనరులను, ప్రభుత్వ పాలన అందుతుందని రాస్తారోకో సందర్భంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వి వీరన్ననాయక్, గొడుగు వెంకట్, కాడబోయిన లింగయ్య, దోగ్గిల తిరుపతి, బానునాయక్, వి ఎస్ రావు గడ్డం నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి విజయ సంకల్ప రథయాత్ర విజయవంతం చేయాలి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో విజయ సంకల్ప రథయాత్ర విజయవంతం చెయ్యాలని బీజేపీ రాష్ట్ర నాయకులు కనగాల వెంకటరామయ్య పిలుపునిచ్చారు.నిన్న నేలకొండపల్లి పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాతూ ఈ నెల 27 న ఖమ్మం జిల్లా కూసుమంచి లో జరిగే విజయ సంకల్ప రథయాత్ర జయప్రదం చేసి ప్రధాని నరేంద్ర మోదీ పాలన కోసం దేశ భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరు కలసిరవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొనాలని అన్నారు.ఈ సమావేశం లో రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి కళ్లెం విజయ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అనంతు ఉపేందర్ జిల్లా కార్యవర్గ సభ్యులు కోటి హనుమంతురావు మండల అధ్యక్షులు మన్నె కృష్ణారావు మండల ప్రధాన కార్యదర్శులు పాగర్తి సుధాకర్ సూరెపల్లి జ్ఞాన రత్నం నాయకులు షేక్ షర్ఫుద్దీన్ నున్నా వెంకయ్య సయ్యద్ మోహినూద్దీన్ బాజా రామకృష్ణ నాగుల్ మీరా కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

## - బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గుమ్మడపు నరసింహ రావు

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండలంలోని తుమ్మలపల్లి రేవల్లి గ్రామాల్లో కెజెఆర్ ఫౌండేషన్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహకారంతో యువకులకు క్రికెట్ వాలీబాల్ కిట్లను బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడాకారులుగా ఎదిగి




నియోజకవర్గానికి ఉన్న తేవాలని క్రీడలు ఆరోగ్యంగా మానసిక ఉల్లాసాన్ని శరీర దృఢత్వాన్ని కలిగిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుమ్మడపు రామేశ్వర్ రావు, ముక్కమల నర్సింహ్మా, నాయకులు మేకల వెంకన్న, సలువాది సైదులు, గొంగడాల సత్యనారాయణ పాల్గొన్నారు.

# గంగమ్మ జాతరలో బిఎల్ఆర్ సందడి



**వేములపల్లి, అక్షితప్రతినిధి :**

వేములపల్లి మండలకేంద్రం శివారులో యాదవుల ఆరాధ్య దైవంగా పూజలందుకుంటున్న శ్రీశ్రీశ్రీగంగమ్మతల్లి జాతరఉత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. గంగమ్మ జాతరలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ లు పాల్గొని గంగమ్మ తల్లికిప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్,పొదిల శ్రీనివాస్, ఎంపిపి పుట్టల సునీత కృపయ్య,బుసిరెడ్డి వెంకట్ రెడ్డి మాజీ సర్పంచులు నగవెల్లి మధు, రవీందర్ రెడ్డి, ఎలే నాగేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, పళ్ళ వెంకటయ్య, జగదీష్ యాదవ్, వైఎస్ఆర్ లతో పాటు కాంగ్రేస్ పార్టీ శ్రేణులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వాటర్ ప్లాంట్లను నిర్మించాలి

## బాలవికాస డైరెక్టర్ ను కోరిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**అక్షిత న్యూస్ రాయపర్తి**

పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని మండలాలలోని అన్ని గ్రామాలలో ప్రజలకు రక్షిత మంచినీటిని అందించడానికి వాటర్ ప్లాంట్ నిర్మాణానికి సహకరించాలని బాలవికాస డైరెక్టర్ షా రెడ్డిని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సోమవారం రోజు కోరారు. బాలాజీ డైరెక్టర్ శివారెడ్డికి వినతిపత్రం అందించిన అనంతరం యశస్విని రెడ్డి మాట్లాడుతూ బాలవికాస డైరెక్టర్ వాటర్ ప్లాంట్ల నిర్మాణానికి సానుకూలంగా స్పందించి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో వాటర్ ప్లాంట్స్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారని అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బాలవికాస డైరెక్టర్ షా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# 28 నుండి మార్చి 19 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు

## -పరీక్ష కేంద్రం పరిధిలో 144 సెక్షన్

## -నిమిషం ఆలస్యం అయితే పరీక్ష కేంద్రానికి నో ఎంట్రీ

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

ఇంటర్మీడియట్ పరీక్షలు ఈనెల 28వ తేదీ నుండి వచ్చే నెల 14వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరిండెంటెట్ శివకోటి, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ఏ.మురళి సోమవారం తెలిపారు. పరీక్షలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరం 28న, ద్వితీయ సంవత్సరం 14 నిర్వహించే పరీక్షలకు 289 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఇందులో ప్రథమ సంవత్సరం 138, ద్వితీయ సంవత్సరం 151 మంది విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, 8:45 గంటల వరకు విద్యార్థులు కేంద్రాల్లోకి చేరుకోవాలని తెలిపారు.



# మూసి ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలి.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్.

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి :**




మూసి ఆయకట్టు పరిధిలోని రైతాంగానికి నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మూసీ ప్రాజెక్ట్ ఎస్.ఇ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలోని ఆలగడప, రాయినిపాలెం ,ముల్కల కాల్వ మూసి ఆయకట్టు పరిధిలోని తక్కెళ్ళపాడు, ఉట్లపల్లి,కాల్వ పల్లి తండా,కాల్వపల్లి, సుబ్బారెడ్డి గూడెం,ఆలగడప రాయని పాలెం,జాలువాయి తండా,ముల్కాళా కాల్వ గ్రామాల రైతులు మూసి కాలువ 3000 ఎకరాల వరకు పంట పొలాలు సాగు చేశారని అన్నారు. మూసి నీటి మీదనే ఆధారపడి ఉండటంతో నీళు రాక భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు బావులు ఎండిపోవడంతో పొట్ట దశలో ఉన్న వరి పంట ఎండిపోతుందన్నారు. మూసి ప్రాజెక్టు ద్వారా వారం రోజులపాటు నీరు విడుదల చేస్తే రైతాంగం వేసిన పంట చేతికి వస్తుందన్నారు. అలాగే సూర్యాపేట మిర్యాలగూడ మూసి ఆయకట్టు గ్రామాలలోని పశువులకు కూడా వేసవికాలం సమీపిస్తుండడంతో నీరు లభ్యత ఉంటుందన్నారు. వెంటనే ప్రభుత్వము మూసి ప్రాజెక్ట్ అధికారులు రైతుల యొక్క ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మూసి ప్రాజెక్ట్ ఎస్.ఈ గారికి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు,రైతు సంఘం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి మూసి ఆయకట్టు గ్రామాల రైతులు గజ్జల జయమ్మ కోటిరెడ్డి, ముత్తయ్య గౌడ్,జెట్టి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పని కాంగ్రెస్ ప్రభుత్వం...

## కాంగ్రెస్ నాయకులు ఇప్ప శ్రీధర్ రెడ్డి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



ప్రతి ఇంట గ్యాస్ భారం తగ్గనుందని, ప్రతి ఇంటికి ఉచితంగా 200 యూనిట్లు కరెంటు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ బండ నాగరం గ్రామ శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం, ఆరోగ్య శ్రీ పథకం అమలు చేసిందన్నారు .మరో రెండు పథకాలు 27వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రారంభం కానున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. మేడారం సమ్మక్క సారక్క జాతరకు మహిళలకు ఉచితంగా ప్రయాణం కల్పించి వారి గుండెల్లో సంతోషాన్ని నింపిన రేవంత్ రెడ్డి నేడు వారి ఇంటిలో వెలుగులు నింపే పథకాలు ప్రారంభించబో తున్నారని అన్నారు. ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్ర బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచి పేదవాడి పై భారాన్ని వేసాయి అన్నారు. ఇది ప్రజా పాలన ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి ప్రజల బాగోగులు తెలుసుకొని ప్రజల ఆర్థిక ఇబ్బందులు కలగకుండా ప్రజా పథకాలు అమలు చేస్తున్న ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు.

# అడ్మిన్ అడిషనల్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన రవి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ అడ్మిన్ అదనపు డీసీపీ గా ఎన్. రవి సోమవారం భాధ్యతలు చేపట్టారు. జోగులాంబ గద్వాల్ అడిషనల్ గా విధులు నిర్వహిస్తున్న అదనపు డీసీపీ రవి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగం అదనపు డీసీపీ గా బాధ్యతలు స్వీకరించారు. 1991 పోలీస్ విభాగంలో చేరి ఎస్. ఐ, సి. ఐ గా మెదక్ జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించగా, డి ఎస్ పి గా సంగారెడ్డి, హైదరాబాద్, కరీంనగర్ ప్రాంతాల్లో పనిచేసారు. గత ఏడాది అదనపు ఎస్పీగా పదోన్నతి పొందారు.సిపి ని మర్యాద పూర్వకంగా కల్సిన అదనపు డీసీపీ సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ అదనపు డీసీపీ గా బాధ్యతలు చేపట్టిన రవి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు.




# స్టోన్ క్రషర్ వల్ల గ్రామ ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు....

## స్టోన్ క్రషర్ ను వెంటనే మూసివేయాలి....

## స్థానిక తహసిల్దార్ కు జిల్లా అధికారులకు వినతి....

**జనగామ ,అక్షిత ప్రతినిధి:**





జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలంలోని, బసిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో స్టోన్ క్రషర్ వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని నల్ల మల్లయ్య, లక్ష్మయ్య స్థానిక తహసిల్దార్ విశాలాక్షికి, స్థానిక పోలీస్ స్టేషన్లో, జనగామ మైనింగ్ ఆఫీసర్లను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బసిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో స్టోన్ క్రషర్ నిబంధనలకు విరుద్ధంగా భారీ యంత్రాలతోనే డ్రిల్లింగ్ చేసే బ్లాస్టింగ్ చేయడం వల్ల బసిరెడ్డి పల్లి గ్రామ ఎస్సీ కులాలకు చెందిన ఇండ్లు ధ్వసం అవ్వడంతో పాటు ,వాటి నుండి వచ్చే శబ్దాల వల్ల గుండెపోటు రావడం, కంకర గా మార్చే క్రమంలో సన్నటి దుమ్మురేణులు గాలిలో కలిసి, వాటిని పీల్చుకోవడం ద్వారా ఊపిరితిత్తులు పాడయే ప్రమాదం ఉందని అన్నారు. కాలుష్య నియంత్రణ శాఖ నిబంధనలని యజమాన్యంవారుపట్టించుకోవడంలేదని, తక్షణమే సంబంధిత శాఖ అధికారులతో విచారణ జరిపించాలని, క్రషర్ ను శాశ్వతంగా తీసివేయాలని కోరారు.



# ఇంటర్మీడియెట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి....!

**ఈ నెల 28 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం....!!**

**ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించరు....!!!**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం నాడు, ఇంటర్మీడియేట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్మీడియెట్ విద్య శాఖ మంత్రి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరట్ లోని డీఐఈవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.







ఈ నెల 28 నుంచి మార్చి 16 వరకు ఇంటర్మీడియేట్ పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. జిల్లాలో (మొదటి, రెండవ) సంవత్సరం కలిపి మొత్తం 9140 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారని తెలిపారు. కావున మొదటి సంవత్సరం నుంచి జనరల్ విద్యార్థులు మొత్తం 3166, వొకేషనల్ విద్యార్థులు 1197 మంది పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. అదే విధంగా రెండవ సంవత్సరం నుంచి జనరల్ విద్యార్థులు 3578, వొకేషనల్ విద్యార్థులు 1198 మంది పరీక్షలు రాయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 18 పరీక్ష కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించినట్లు తెలిపారు. అలాగే హల్ టికెట్, పెన్, పెన్సిల్, రబ్బర్, ఎగ్జామ్ ప్యాడ్, మాథెమాటికల్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించనున్నట్లు వివరించారు. నోటు బుక్కులు, సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలకు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి లేదని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయన్నారు.జిల్లాలో జనగామ మండలానికి (10,) నర్మెట్ట కు ఒకటి, స్టేషన్ ఘనపూర్ కు 3, జాఫర్గడ్ కు ఒకటి, పాలకుర్తి కి ఒకటి, కొడకండ్ల కు ఒకటి, దేవరుప్పుల కు ఒకటి మొత్తం (18) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వెబ్ సైట్ నుంచి హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం పరీక్షల కోసం విద్యార్థులు పడే మానసిక ఒత్తిడి నుంచి బయట పడేందుకు (14416) టోల్ ఫ్రీ నంబర్ కు సంప్రదించాలని కోరారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా నిపుణులు తగు సలహాలు, సూచనలు అందిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయరాజు, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడితో కలిసి భర్తను హత మార్చిన భార్య

**హుజూర్ నగర్, అక్షిత ప్రతినిధి :**

అక్రమ సంబంధం హత్యకు దారి తీసింది. అక్రమ సంబందానికి అడ్డు వస్తున్నాడని భావించి ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసినట్లు మృతుని అక్కలు పోలీస్ లకు ఫిర్యాదు చేశారు. ఓ వికలాంగుడి హత్య కలకలం రేపింది.ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే... వీర గోపయ్య, వీరకుమారి భార్య భర్తలు. వీరికి వినిత, వినయ్ అనే ఇద్దరు పిల్లలు కలరు. వీరి దాంపత్య జీవితం కొంత కాలం చక్కగా సాగినప్పటికి అక్రమ సంబంధం వీరి కుటుంబంలో చిచ్చు రాజేసింది. తరచుగా వివాదాలు తలెత్తాయి. వీర గోపయ్య భార్య వీరకుమారి అత్యంత కిరాతకంగా తన ప్రియుడితో కలిసి మేళ్లచెరువులో వారి సొంత నివాసంలో కొట్టి చంపినట్టుగా మృతుని అక్కలు ఆరోపించారు.గతంలో కూడా అక్రమ సంబంధం బయటపడటంతో హెచ్చరించడం జరిగింది. ఇద్దరు పిల్లల కోసం తన తమ్ముడిని వీర కుమారి, ఏదన్నా పట్టించుకోవద్దని చెప్పి ఎంతో నచ్చజెప్పి ఉంచామని తరచూ కూడా గొడవలు అవుతూ ఉండేవనిసర్ధి చెప్పి వెళ్లే వాళ్ళమని తమతో ఎప్పుడు సన్నిహితంగా ఉండేది కాదని మొదటి నుంచి కూడా ఆమె క్యారెక్టర్ కొంత అనుమానస్పదంగానే ఉండేదని అన్నారు. పోలీస్ స్టేషన్ లో కూడా వీర కుమారి ప్రియుడుపై ఒకసారి పంచాయతీ పెట్టడంతో ఒకటి రెండు రోజులు మామూలుగా ఉండి తర్వాత నుండి మళ్లీ వారిద్దరి మధ్య సన్నిహిత సంబంధాలు కొనసాగించారని తెలిపారు.మృతుడు గోపయ్య వృత్తిరీత్యా రజకుడు.



శనివారం రాత్రి ఓ ఫంక్షన్ కి వెళ్లి దోర్నాపాకు కట్టి ఇంటికి తిరిగి రావడం జరిగిందని, పిల్లలకి ఫంక్షన్ నుండి భోజనం తీసుకువచ్చి పెట్టడం జరిగిందని చెప్పారు. మృతుడు గోపయ్య వచ్చేసరికే తన ప్రియుడుతో ఇంట్లో భార్య మరొకరితో సన్నిహితంగా ఉండటంతో అక్కడ ఇద్దరు మధ్య వాగ్వాదం జరిగి, ఇద్దరూ కలిసి తన తమ్ముడిని తీవ్రస్థాయిలో కొట్టి చంపారని మృతిని అక్కలు ఆరోపిస్తున్నారు. మృతుడు భార్య వీరమ్మ వల్ల పిల్లలకు కూడా ప్రాణహాని ఉందని, పోలీసులు వెంటనే స్పందించి వీరమ్మ పై కఠిన చర్యలు తీసుకోవాలని, మరోసారి ఎవరికీ ఇటువంటి ఘటనలు జరగకుండా వీరమ్మ, వీరమ్మ ప్రియుడుపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని వీరికి వేసే శిక్ష చాలా కఠినంగా ఉండాలని డిమాండ్ చేశారు. ఓ వికలాంగుడిపై ఇంత పాశాచికంగా దాడి చేసి హత్య చేసిన ప్రియుడిని కఠినంగా శిక్షించాలని కోరారు. మేళ్లచెరువు ఎస్ఐ పరమేశ్వర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మేళ్లచెరువులో ప్రియుడు మోజులో పడి భర్తను హత్య చేసినట్టుగా మృతుడు వీర గోపయ్య అక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వీర కుమారిని విచారించడం జరుగుతుందని తెలిపారు. పూర్తిస్థాయిలో విచారించి నిందితుల్ని కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తమపై అధికారులకు సమాచారం ఇచ్చామని నిందితులను త్వరలో రిమాండ్ కి పంపుతున్నట్లు తెలిపారు.

# స్వీప్ కార్యక్రమం ద్వారా ఓటర్ చైతన్య కార్యక్రమం

## ..రాష్ట్ర నోడల్ అధికారిని భవాని శంకర్




**వరంగల్, అక్షిత బ్యూరో:**

లోక్ సభ ఎన్నికలలో ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలిపేందుకు గోపాల పూర్ చౌరస్తాలో స్వీప్ అవేర్నెస్ కార్యక్రమంలో పాల్గొన్న స్టేట్ స్వీప్ నోడల్ అధికారి భవాని శంకర్ , జిల్లా స్వీప్ నోడల్ అధికారి పి భాగ్యలక్ష్మి, మెప్మా టౌన్ ప్రాజెక్ట్ అధికారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నియామక పత్రాలు పంపిణీ



**అక్షితన్యూస్ ఘట్కేసర్ సోమవారం26**

ఘట్కేసర్ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి నూతనంగా మున్సిపల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ,వైస్ ప్రెసిడెంట్ లను ప్రకటిచడం జరిగింది జనరల్ సెక్రెటరీ గా సయ్యిద్ యాహియ వైస్ ప్రెసిడెంట్ లు గా మొహమ్మద్ రఫీయుద్దిన్ బర్ల సుభాష్ ముదిరాజ్ లకు సోమవారం నియామక పత్రాలను అందచేసిన మేడ్చల్ నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త సుశాంత్ గౌడ్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు మామీళ్ళ ముత్యాల యాదవ్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్ కౌన్సిలర్ కడపోళ్ళ మల్లేష్ గణేష్ నాయక్ పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ ఏటేల్లి శ్రీనివాస్ ను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సూర్య ప్రభంజనం దిన పత్రిక ఎడిటర్ ఏటెల్లి శ్రీనివాస్ ను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సోమవారం ఆయన నివాసంలో శ్రీనివాస్ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, పున్న జగన్మోహన్, మందడి రవీందర్ రెడ్డి, మందడి ప్రభాకర్ రెడ్డి, గుత్తా నర్సింహారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, జెల్లా వెంకటేశం, ఎంపీటీసీలు ఎండి రెహాన్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి అక్రమ్, గొలుసుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటిగ్రేటెడ్ ఎస్సీ హాస్టల్ భవనాన్ని స్థానిక ఎస్సీ హాస్టల్ కే అప్పగించాలి

## -ప్రజావాణిలో ఎస్ఎఫ్ఐ నాయకుల వినతి

**చేర్యాల,ఫిబ్రవరి 26 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ ఎస్సీ హాస్టల్ భవనాన్ని ఎస్సీ హాస్టల్ విద్యార్థులకే అప్పజెప్పలని, వేరే మండలాల్లో ఉన్న విద్యార్థులకు హాస్టల్ ను అప్పజెప్పలని చూస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ హెచ్చరించారు. ఈ విషయంపై సోమవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి లో పాలన అధికారి రెహమాన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఉమ్మడి జిల్లాలో ఉన్నప్పుడు చేర్యాలకు ఇంటిగ్రేటెడ్ హాస్టల్ మంజూరు అయ్యిందని, అందులో మహిళ డిగ్రీ గురుకుల కళాశాలను కొనసాగించారని, ప్రస్తుతం ఈ డిగ్రీ కాలేజీ ఇటీవల సిద్దిపేట కు షిఫ్ట్ అయిన కూడా, ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు ఈ భవనాన్ని కేటాయించకుండా, వేరే మండలంలోని విద్యార్థులకు హాస్టల్ అప్పగించాలని చూడడం సరియైన పద్ధతి కాదని స్థానికంగా ఉన్న విద్యార్థులకు హాస్టల్ ని కేటాయించి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ గా అప్గ్రేడ్ గా చేయాలని వారూ డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తడూరి భరత్,సమీర్, మధు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ చైర్మన్‌గా ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ అక్షిత ప్రతినిది**

కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఆవుల రామారావుపై ఇటీవల పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో కోర్టు స్టే అనంతరం నూతన చైర్మన్ గా ఈరోజు కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన ఓరుగంటి. శ్రీనివాస్ రెడ్డి నేడు బాధ్యతలు స్వీకరించారు. సోమవారం కోదాడ పిఎసిఎస్ కార్యాలయంలో సూర్యాపేట డి.ఎస్. ఓ. పద్మ 12 మంది డైరెక్టర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సంఘ సభ్యులందరి ఆమోదంతో శ్రీనివాస్ రెడ్డిని చైర్మన్ గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుల సంక్షేమానికి కృషి చేస్తూ సంఘ అభివృద్ధికి తోడ్పడాలని చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్లు ఇందిరా, పద్మజా, రవికుమార్ వైస్ చైర్మన్ బుడిగం.నరేష్,మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు. పాండురంగారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి. రామారావు,మండల. అధ్యక్షులువరప్రసాద్ రెడ్డి ,సొసైటి మాజీచైర్మన్ తొటశ్రీను అవుదొడ్డి. ధన మూర్తి, డైరెక్టర్లు శిరం శెట్టి. వెంకటేశ్వర్లు, పార్వతి, కమతం. వెంకటయ్య, ప్రభాకర్ రావు, గుజ్జ.బాబు,గోబ్రా, శెట్టి. శ్రీనివాసరావు, చంద్రమౌళి, సీతారామయ్య,రమాదేవి నలజాల. శ్రీనివాసరావు, సీఈఓ మంద. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# రైతులను వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతున్న మోడీ

## - మోడీని గద్దె దించితేనే దేశానికి మేలు

## - పేటలో రైతు ఉద్యమాలకు మద్దతుగా సిపిఐ నిరసన ర్యాలీ

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

దేశంలో వ్యవసాయాన్ని, రైతులను ఆగం చేసేందుకు మోడీ కంకణం కట్టుకున్నాడని వ్యవసాయన్ని బడా కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఢిల్లీలో రైతులు నిర్వహిస్తున్న ఉద్యమాలకు మద్దతుగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించి రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో రైతుల సమస్యలపై ఢిల్లీలో ఉద్యమం చేసిన సమయంలో 750 మంది రైతులు మృతి చెందారని తిరిగి ప్రస్తుతం చేస్తున్న ఉద్యమంలో ముగ్గురు రైతులను మోడీ బలి తీసుకున్నాడన్నారు. రైతాంగాన్ని వ్యవసాయాన్ని కాపాడకుండా కార్పొరేట్ శక్తులకు ధారథత్తం చేసేందుకు బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, ఎమ్మెస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న రైతులపై మరణకాండ సృష్టించడం అమానుషమన్నారు. ఢిల్లీలో రైతుల ఉద్యమం విరమణ సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదో మోడీ సమాధానం చెప్పాలన్నారు. కేంద్రంలో పదేళ్ల పాలనలో ఉన్న బిజెపి ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్ని రంగాల్లో విఫలమైందని నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని పేదలకు అకౌంట్లో డబ్బులు వేస్తామని వేయలేదన్నారు. మోడీని గద్దె దించితేనే రైతులకు మేలు జరిగే వ్యవసాయ రంగం బాగుపడుతుందని అన్నారు. మోడీ గద్దె దిగే వరకు మా ఉద్యమం ఆగదని రైతులకు తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యల్లావుల రాములు,మేకల శ్రీనివాస్, ఉస్తెల నారాయణరెడ్డి, ఎల్లంల యాదగిరి, ధూళిపాల ధనుంజయ నాయుడు , బద్దం కృష్ణారెడ్డి, ఎస్కె లతీఫ్, దేవారం మల్లేశ్వరి, ప్రజా సంఘాల జిల్లా బాధ్యులు దొడ్డ వెంకటయ్య, రెమిడాల రాజు, చేపూరి కొండలు, గోపగాని రవి, పట్టణ కార్యదర్శులు బూర వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, పాపిరెడ్డి, అమరారపు పున్నయ్య, సింహాద్రి, పాల్వాయి పున్నయ్య, యల్లావుల రమేష్, దంతాల రాంబాబు, నిమ్మల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణం శంకుస్థాపన

**గరిడేపల్లి అక్షిత న్యూస్**



గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామం లో పురాతనమైన కాకతీయ కాలంలో నిర్మించిన దేవాలయం నూతన పునర్నిర్మాణం చేసేందుకు గ్రామస్తులు , పెద్దలు ప్రముఖులు నిర్ణయంతో స్వస్తిశ్రీ చంద్రమానేన శ్రీ శోభకృత నామ సంవత్సర విదియ సోమవారం ఉదయం ఉత్తరా నక్షత్రం మేష లగ్నం సమయంలో పునర్నిర్మాణ శంకుస్థాపన జరిపారు. ఈ కార్యక్రమానికి పొనుగోడు మాజీ గ్రామ సర్పంచ్ జోగు సరోజన పిచ్చిరెడ్డి జెపిఆర్ ఫౌండేషన్ కోశాధికారి అరవింద్ రెడ్డి, బాల్తు వెంకటేశ్వర్లు, అనంత చంద్రయ్య , చామకూరి అంజి , కటకం వేణు, శ్రీదేవి, పిచ్చయ్య పగడాల నర్సిరెడ్డి, చామకూరి సుధాకర్, బుచ్చిరెడ్డి గోవిందమ్మ, నందిపాటి సైదులు పగడాల లక్ష్మి, పోకల వెంకన్న, బిల్లా వెంకటేశ్వర్లు, పోలంపల్లి సైదులు, సుందరి రమేష్, నరేష్ , పకీర్ ఉపేందర్ , అశోక్, గ్రామ పెద్దలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక జాతరలు

## మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**వేములపల్లి, అక్షితప్రతినిధి :**

తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం జాతరలు అని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావుఅన్నారు. వేములపల్లిమండలం, గ్రామ శివారులో కొలువైన యాదవుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి జాతర ఉత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గంగమ్మ జాతరకు హాజరై ప్రత్యేకపూజలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వేములపల్లి,మాడ్గులపల్లి మండల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, వేములపల్లి గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్,గురువయ్య, నాగవెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



